VISALAANDHRA Phone 6375

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

7-2583

సంపుటి 17. సంచిక 36 | విజయవాడ 17—5—1967 బుధవారం [6 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు. 22.00	...	రు. 25.50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

గుణము పొడుపు
లక్షలాదులు సుపయోగించు
సాధారణము పాకెట్టు తీపు ఉప్పు
సంజీవ గూడు పండ్ల పొడి
I.O.L.ఔషధయుక్తమైనది: పండ్లసంకటములను అణచును
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అల్ట్రామంట్రిక్ నరముల బలవృద్ధి టానిక్
సుజీలా ఆరోగ్యమును వృద్ధిపరచును
బొంగామలకతైలము
సోల్ ఏజంట్లు: యునైటెడ్ కంపెనీ, హైదరాబాద్, విజయవాడ, బొంబాయి.19

మా స్టాకిస్టులుగా పుండుటకు మీ కిష్టమేనా ?

కాంగ్రెస్‌పార్టీలో వుంటూ ప్రజలకు సేవ చేయటం అసాధ్యం

మాజీ కాంగ్రెస్‌వాదుల పాట్నా సదస్సులో ప్రముఖుల స్పష్టీకరణ

"భారతీయక్రాంతిదళ్" అవతరణ : మాజీ కాంగ్రెస్ నాయకుల సదస్సు నిర్ణయం

పాట్నా, మే 15

పాట్నాలో గత రెండురోజులుగా జరుగుతున్న 10 రాష్ట్రాల కాంగ్రెసేతర నాయకుల సదస్సు నేడు 3 గంటలపాటు సుదీర్ఘ చర్చ అనంతరం తమ నూతన అఖిల భారత పార్టీకి "భారతీయ క్రాంతిదళ్" అని నామకరణం చేసింది

ఈ సమావేశం బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా నివాస గృహంలో ఆయన అధ్యక్షతన జరిగింది.

ఉదయం సమావేశానికి హాజరయిన వారిలో పశ్చిమ బెంగాల్, ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ, పశ్చిమ బెంగాల్ ఆహార మంత్రి డాక్టర్ ప్రఫుల్ల చంద్రఘోష్, ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరే కృష్ణమోహతాబ్, ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, ఆచార్య జె. బి. కృపలానీ, శ్రీ పి. కె. కృష్ణమేనన్, రాజస్థాన్ మాజీముఖ్యమంత్రి శ్రీ కుంభారామ్ ఆర్యా, ఒరిస్సా జనకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యుధిష్ఠిర మహంతి, మహారాష్ట్ర జనకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యస్. యస్. నాయక్, శ్రీ లాలాజగత్ నారాయణ్, యం. పి. హరియానాకు వున్నారు.

పశ్చిమబెంగాల్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఎంకాబ్, హరియానా, పంజాబ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలనుండి 100 మందికి పైగా ప్రతినిధులు, ఆహ్వానితులు ఈ సదస్సుకు విచ్చేశారు.

నూతన పార్టీకి పేరును సూచించేందుకు నిన్నటి రోజున ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ కన్వీనర్‌గా ఏర్పాటయిన సారథ్య సంఘం ప్రతిపాదించిన మూడాయిదా తీర్మానరూపే నేడు సుదీర్ఘమైన చర్చ జరిగింది.

నూతన పార్టీ "నవభారతదళ్" అన్న పేరును ఆకమిటీ సూచించింది. అయితే అది అంత బాగాలేదనీ ప్రజలలో ఉత్తేజాన్ని రేకెత్తించేదిగా లేదని సదస్సు భావించింది.

సదస్సు కొత్తపార్టీ లక్ష్య ప్రకటన ఈ విధంగా వున్నది:

"ఎలాంటి దోపిడీకి, అన్యాయానికి తావులేకుండా మానవులంతా సౌభాగ్యాన్ని సమంగా పంచుకుంటూ సమాన హక్కులను అనుభవించే సోషలిస్టు సమాజ నిర్మాణానికి పాటుపడటం మా విధిగా మేము నమ్ముతున్నాం.

"అలాంటి సమాజాన్ని ప్రజాతంత్ర రాజ్యాంగ పద్ధతులద్వారా స్థాపించాలని మేము విశ్వసిస్తున్నాం.

"ఈ లక్ష్యసాధనకు భారతీయ క్రాంతిదళ్ అనే అఖిల భారత రాజకీయ పార్టీనిర్మించాలని మేము తీర్మానించాం."

ప్రజామోదం పొందగలిగిన, శక్తివంతమైన పరిపాలను కలుగజేయాలనీ, ప్రజలందరి జీవిత ప్రాథమిక అవసరాలను తీర్చాలనీ, ఉద్యోగ అవకాశాలను పెంపొందించాలని కూడా దాని లక్ష్య ప్రకటనలో పేర్కొనబడింది.

పార్టీ కార్యక్రమాన్ని నిబంధనావళిని తయారు చేసేందుకు, అన్ని రాష్ట్రాలలోనూ పార్టీ శాఖలను నెలకొల్పేందుకు, నిబంధనావళిని, కార్యక్రమాన్ని ఆమోదించేందుకు; కార్యదర్శివర్గాన్ని, కార్యవర్గ కమిటీలను ఎన్నుకొనేందుకుగాను 3 మాసాల లోపుగా ప్రతినిధుల మహాసభను ఏర్పాటు చేసేందుకు, నూతన కమిటీ ఎన్నికయేంతవరకు తాత్కాలిక కార్యవర్గ కమిటీగా వ్యవహరించేందుకుగాను ఒక కమిటీని నియమించాలని నారథ్య సంఘం సూచించింది.

పెనమలూరులో తేదీలు 13, 14 తేదీలలో జరిగిన ప్రదేశ్ వ్యవసాయ కార్మిక శివ మహాసభ వేదికపై (నుంచి నుండి ఎడమకు) శ్రీ కోండ్రు సుబ్బారావు సంఘ ఉపాధ్యక్షులు, ప్రసంగిస్తున్న శ్రీ నర్సయ్య, అధ్యక్షులు శ్రీ పశ్చిమబెంగాల్ ఇరిగేషన్‌శాఖ మంత్రి, శ్రీ మంత్రి రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీ వై. వి. కృష్ణారావు రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి

బీహార్ కరువుబాధితులకు కేంద్రం తగు సహాయాన్ని అందజేయాలని విజ్ఞప్తి

పాట్నా, మే 16

కాంగ్రెస్‌పార్టీనే అంటిపెట్టుకొనివుండి దేశానికి సేవచేయటం ఇక ఏమాత్రం సాధ్యంకాదని పెక్కుమంది మాజీ కాంగ్రెస్ ప్రముఖులు నిన్న ఇక్కడ తమ ప్రసంగాలలో పేర్కొన్నారు

కాంగ్రెస్ విధానాలతోరోసి కాంగ్రెస్‌తో తెగతెంపులు చేసుకొని - అఖిల భారత స్థాయిలో భారతీయ క్రాంతిదళ్ అనే కొత్త పార్టీని ఏర్పరుచుకున్న సందర్భంగా ఆ నాయకులు తామెందుకు కాంగ్రెస్‌ను విడనాడవలసి వచ్చిందో వివరించారు

బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ ప్రసంగిస్తూ కాంగ్రెస్‌లో వుండి దేశానికి సేవ చేయవచ్చునని ఎన్నాళ్లుగానో తాను 47 సంవత్సరాలు కాంగ్రెస్‌లోనే వుండి ఎదిచేశానని. అయితే కాంగ్రెస్‌లో సోషలిజంకాని ప్రజాస్వామ్యంకాని లేవని చెప్పి ఎలిగిపోయిందని. కాంగ్రెస్ పార్టీలోనే వుండి దేశానికి, ప్రజలకు సేవచేయటం ఏమాత్రం సాధ్యంకాదని అన్నారు

శ్రీ అజయ్ ముఖర్జీ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

"పెక్కు రాష్ట్రాలలో ఓటర్లు కాంగ్రెస్‌ను వ్యతిరేకించి ఓటుచేసి, కాంగ్రెస్‌ను అధికారంనుండి తొలగించి, దేశంలో ప్రజాస్వామ్య సోషలిస్టు వ్యవస్థానికు అవకాశం కల్పించారు. ఓటర్లు కాంగ్రెస్‌ను వ్యతిరేకంగా ఓటు చేసినప్పటికీ, ఏ పక్కన ఎవరి పరిపాలనాని, పార్టీనుగాని అనుకూలంగా తీర్పు ఇవ్వలేదు. ఈ ఎన్నికల్లో ప్రజలు కోర్కెలను ఇవ్వాలను ఆశగలవైన, తమను వాళ్లకి ఏర్పాటు చేయవలసినబాధ్యత మనపై వున్నది. ప్రజలు కోరిన విధంగా కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ కాంగ్రెసు గద్దె దించవలసిన బాధ్యతమనదా వున్నది.

శ్రీ వి. కె. కృష్ణమేనన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పెత్తందార్ల పార్టీయైపోయిందని అన్నారు. కాంగ్రెస్‌పార్టీలో ప్రజాస్వామ్యం, నిజాయితీ ఎల్పుతాయం, క్రమశిక్షణ హృదయమైనవని అన్నారు. సోషలిజంనుండ కాంగ్రెస్ తియ్యటి మాటలు చెప్పటం మినహా క్రియ ఏమీలేదని అన్నారు.

శ్రీ కృష్ణమేనన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కాంగ్రెసు పార్టీలో అంతర్గతమైనవున్న బలహీనతలు. లోపాల కారణంగా అంతర్జాతీయ రంగంలో భారతదేశం ఎలుకబడి తగ్గిపోతున్నదని అన్నారు. కొలది సంవత్సరాల క్రితం భారతదేశం ప్రపంచ దాంతికి గణనీయంగా చోటూదం చేసిందని అన్నారు.

సోషలిస్టు శక్తులు ఐక్యం కావలసిన తరుణం

దేశంలోని యావత్ ప్రజాతంత్ర సోషలిస్టు శక్తులు ఐక్యంకావల్సిన సమయం ఆసన్నమైనదని తాను భావిస్తున్నానని అన్నారు.

సోషలిజాన్ని అదుపు జరుపుచూ భారత దేశం నుండి దేశంలోనుండి పేదరికాన్ని పారద్రోలటం అనంతరమని ఆయనఅన్నారు.

ఒరిస్సా జన కాంగ్రెస్ నాయకులు

(మిగతా 5 వ పేజీలో)

పని చెయ్యని నీటి సరఫరా లారీలు

ఆలూరు తాలూకాలో నీటి సరఫరా ఏర్పాట్లు ఆధ్వాన్న స్థితి;

హైదరాబాద్, మే 16

నీటి ఎద్దడి నివారణంగా ఏర్పాటు అలూరు తాలూకాలోని (కర్నూల్ జిల్లా) 14 గ్రామాలకు మాత్రమే 4 లారీలతో ప్రభుత్వం నిరవధిక నీటి సరఫరాకు ఏర్పాటు చేసింది

ఈ మధ్యనుండా ఇంతకంటే సరిగ్గా కొనసాగటంలేదు అని రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ కె. వి. జనార్దనరెడ్డి నేడిక్కడ ఎత్తికలారికి చెప్పారు.

ఆ తాలూకాలోని రెండు ఎనిమిదేళ్ల లేదు మిగతా రెండింటిలో ఒకటి కొంత సేపు మాత్రమే ఎచేస్తున్నదని అయన తెలియజేశారు.

తాను నిన్న ఆ ప్రాంతంలోని ఏడు గ్రామాల్లో పర్యటించానని. అనంతపురం జిల్లా గల గ్రామానికి రోజుకు మొత్తం నాలుగు, ఆ పైన జిల్లా గల గ్రామాలకు అంతకు రెట్టింపు నీరు సరఫరా చేయవలసిందిగా తాను ఆదేశించానని ఆ కుదుపెప్పారు.

కేంద్రంలో మూలుకున్న నీటి సరఫరా పథకం

రాష్ట్రప్రభుత్వం తయారుచేసిన అలూరు నీటి సరఫరా పథకం కేంద్రప్రభుత్వ సచివాలయంలో ఏడు మూలుగుతూవుంది. ఆ పథకానికి 53 లక్షల రూపాయలు లభ్యమవుతుందని అంచనా వేశారు.

ఈ సమస్యపై స్థానిక శాసనసభ్యుడు శ్రీ డి. గోవిందరాజు నిరాహారదీక్షకు సంకల్పించారు.

విల్సన్ దిష్టిబొమ్మ దగ్ధం

పెకింగ్‌లో బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శన

పెకింగ్, మే 16

పెకింగ్‌లో బ్రిటిష్ రాయబార కార్యాలయం ముందు వేలాది మైన పౌరులు మూడో రోజు ఎదో పెద్దగా ప్రదర్శనలు జరిపి. విల్సన్ గద్దెబొమ్మను దగ్ధం చేశారు.

'విల్సన్‌ను ఉరితీయాలి', 'బ్రిటిష్ సామ్రాజ్యవాదం నశించాలి' అంటూ ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

హాంగ్‌కాంగ్‌లో గత వారం జరిగిన మైన పౌరుల ప్రదర్శనపై బ్రిటిష్‌వారు జరిపిన అత్యాచారాలను నిరసనగా ఈ ప్రదర్శన జరిగినట్లు తెలుస్తున్నది.

అరేబియా సముద్రంలో వాయుగుండం

మద్రాసు, మే 16

ఈ రోజు ఉదయం అరేబియా సముద్రంలో వాయుగుండం ఏర్పడింది ఇది మంగళూరుకు నైరుతిదిశగా 150 కిలోమీటర్ల దూరంలో మేర్పడి ఉత్తర దిశగానడుస్తూ వుంది.

కేరళ మద్రాసు రాష్ట్రాలపైకి స్వల్పంగా మబ్బులవలు వస్తున్నవని మద్రాసులోని వాతావరణ పరిశోధనా శాఖ ప్రకటించింది.

ఈ ప్రాంతంలో మరో రెండు వాయుగుండాలు ఏర్పడుతుంటాయి. వర్షపాతం ప్రారంభం కావడం జరగవచ్చునని అంచనా.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 16

ఈ రోజు విజయవాడలో ఉష్ణోగ్రత 102 డిగ్రీల ఫారన్‌హీట్ వుంది

23 వ తేదీ అర్ధరాత్రి నుండి ఆర్. టి. సి. ఉద్యోగుల సమ్మె

హైదరాబాద్, మే 15

వాచ్‌అండ్‌వార్డు సిబ్బంది. డిస్పెన్సరీ సిబ్బంది మినహా ఆర్ టి సి ఉద్యోగులంతా మే 23 వ తేదీ అర్ధరాత్రినుండి రాష్ట్రవ్యాపితంగా సమ్మె ప్రారంభించాలని సంయుక్త కార్యాచరణ సమితి పిలుపిచ్చింది

ఆర్ టి. సి. ఉద్యోగులంతా మే 19 న ఉద్యోగులు ప్రదర్శనలు జరిగి తమ కోర్కెలను అధికారులకు ప్రజల దృష్టికి తీసుకు రావడానికి సావధాన దినోత్సవాలు జరపవలసిందిగా కోరింది.

నేడు జరిగిన సంయుక్త కార్యాచరణ సంఘం ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి ఉద్యోగుల సంఘం, ఆర్. టి. సి. ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సంఘాలు సమావేశమై ప్రతినిధులతో ఏర్పడింది. సమావేశం అమోదించిన తీర్మానాన్ని సంయుక్త కార్యాచరణ సంఘ కన్వీనర్లు శ్రీ ఏ రాములు, శ్రీ వి. రామమోహనరావు సమావేశాలు చేశారు.

ఆర్. టి. సి. ఉద్యోగుల వేతనం, కరువుభత్యంపై 30 శాతం తాత్కాలిక సహాయం యివ్వవలసిందిగాను. 1967 నవంబరు 1 నాటికి పెన్షను కరువుభత్యాన్ని కోరుతున్న న్యాయ సమ్మతమైన కోర్కెలతో ఆర్. టి. సి. మేనేజిమెంటు అంగీకరించాలని, లేని పక్షాన సమ్మెకు దిగుతామని ఆర్. టి. సి ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం గుర్తిస్తుందని తెలియజేసింది

సంప్రతింపులద్వారా సంతృప్తికరమైన ఒప్పందాన్ని చేసుకోవడానికి చర్చలు తీసుకోవడానికి బదులు రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యను సమస్యగా ఎదుర్కోవడానికు నిరాకరించినందు, ఆవిధంగా ఆర్. టి. సి ఉద్యోగుల న్యాయసమ్మతమైన సమ్మెను పట్టు వ్యతిరేకమైనదిగా ప్రకటించడానికి, కార్మికులతిరుగుబాటును ఎగదోయడానికి ప్రయత్నిస్తోందని తెలియజేశారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం చేబట్టిన అన్యాయమైన చర్యను ఆర్ టి. సి ఉద్యోగులంతా తమ కోర్కెల సాధనకు బలాన్ని కూడ దీసుకొని, పోరాటం జరపడంకంటే మరో మార్గంలేదు.

కార్మికులంతా సమ్మెలోచేరి అన్నిత్యాగాలకు సిద్ధమై, సమ్మెను జయప్రదంచేయాలని యీ సమావేశం విజ్ఞప్తి చేసింది.

సూచనల్లేకుండా సంఘంతో ప్రస్తుత పరిస్థితంతా పరిశీలించి, ఉద్యోగులసమ్మెను బలపరచడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

ఆర్. టి. సి. ఉద్యోగుల న్యాయ సమ్మతమైన పోరాటాన్ని బలపరచవలసిందిగా ప్రజలకు కార్మిక వర్గానికి, అన్ని ప్రజా సంస్థలకు సమావేశం విజ్ఞప్తి చేసింది.

భూసేంద్రమండల్ యస్. యస్. పి. పార్లమెంటరీ బోర్డు కొత్త ఛైర్మన్

పూనా మే 16

శ్రీ సుధీర్ ఘాటే, శ్రీ మహేంద్ర మండల్‌ను తమ పార్లమెంటరీ బోర్డు ఛైర్మన్‌గా సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నియమించింది.

ఈ నిర్ణయం తిరువనంతపురంలో గత వారం జరిగిన సమావేశంలో జరిగినట్లు పార్టీ అధ్యక్షులు శ్రీ యస్. యం. జోషీ నేడిక్కడ తెలియజేశారు.

శ్రీ జి మురహరిరావే హైదరాబాద్‌కు చెందిన శ్రీ ఇద్రీస్‌బాబ్‌పట్టిని పార్టీ కార్యదర్శిగా ని మించారు.

ధాన్యం దొంగవ్యాపారులపై ఘెరావ్‌లు

తప్పనిసరి కావచ్చని ఉ. పరేశ్ ఆహార మంత్రి శ్రీ జార్ఖండ్ రాయ్ ప్రకటన

అగర్తలా, మే 16

తమ రాష్ట్రంలో ఆహార ధాన్యాల వర్తకులు ప్రభుత్వంతో తలపడి బలాబలాల్ని తేల్చుకోజూస్తున్నారు. పర్యవసానం ఎలా ఉన్నా ప్రదేశ్ ఆహారశాఖ మంత్రి శ్రీ జార్ఖండ్ రాయ్ నిన్న యిక్కడ పత్రికల వారితో చెప్పారు.

పరిస్థితి యింతవరకూ వచ్చింది. కనుక మేము అత్యవసర నిలవదారులపై ఘెరావ్‌లు జరపవలసిందిగా ప్రజలను సలహా ఇవ్వడం అవసరం కావచ్చు.

"ఒక నిర్ణీత వ్యవధిలో తిండిగింజల ధరలను తగ్గించలేకపోతే నేను మంత్రిగా వుండటం నిష్ప్రయోజనం" అని ఆయన తన దృఢసంకల్పాన్ని వెల్లడించారు.

శ్రీ రాయ్ ఈ ప్రాంతంలో కొత్తగా యేర్పరచిన బ్లాక్ బోర్డులను తనిఖీ చేసేందుకు యిక్కడకు వచ్చారు.

ఆయన నాలుగు పోట్ల బహిరంగసభల్లో ప్రసంగించారు. ప్రజలు యివ్వగల తమవంతు మద్దతు తీసుకున్నారు.

ఆహార సమస్య జాతీయ సమస్యగా అందరికు దానిని అర్థంయిలా పరిష్కరించాల్సివుంటుంది. ఇందుకోసం తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆయన వివరించారు.

భారతీయ ఆయుః ప్రమాణం 27 నుండి 50 సంవత్సరాలకు పెరుగుదల

జెనీవా, మే 16

భారతీయుల ఆయుః ప్రమాణం సగటున మూడాను 50 సంవత్సరాలు వుంది. 1920లో యిది 27 సంవత్సరాలు

కేంద్రఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కుంభశేఖర్ యీ సమావేశాన్ని నేడిక్కడ ప్రారంభిస్తూ ప్రసంగ ఆరోగ్యసంస్థ 20 వ వార్షిక మహాసభలో తెలియజేశారు.

లోక్‌సభ బడ్జెట్ సమావేశం

న్యూఢిల్లీ, మే 16

లోక్‌సభ బడ్జెట్ సమావేశం యీ నెల 22 నుండి ప్రారంభమౌతుంది

మొరటోజీదేశాయ్ ఫైనాన్సుమంత్రి ప్రదేశ్ ఎత్తారు.

అదేరోజున రాష్ట్రపతి సమావేశం మరా ప్రారంభమౌతుంది.

వ్యవసాయ కార్మిక సంఘం సంప్రదింపులు

మెదక్, మే 16

ధరలు విపరీతంగా పెరిగిన కారణంగా వేతనాలలో 30 శాతం తాత్కాలిక భృతికై ఆర్. టి. సి. కార్మికులు పాల్గొన్న పోరాటాన్ని బలపరుస్తూ, ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ ఈ నెల 11, 14 తేదీలలో జరిగిన ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 3 వ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది

ఆ తీర్మానంలో ఇంకా తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ ఎంప్లాయీస్ ధరలు విపరీతంగా పెరిగిన కారణంగా తమ వేతనాలలో 30 శాతం మెరుగుదల యివ్వవలసిందిగా కోరారు.

(మిగతా 5 వ పేజీలో)

ప. పాకిస్తాన్‌లో మరికొన్ని బానిస శ్రమ శిబిరాల పట్టివేత

వంద మందికి బంధ విముక్తి

ముల్తాన్, (ప. పాకిస్తాన్) మే 16

పశ్చిమ పాకిస్తాన్‌లోని ముల్తాన్ ప్రాంతంలో పోలీసులు నిన్న 18 బానిస శిబిరాల మీద దాడులు చేశారు. వాటిలో నిర్బంధించబడివున్న 117 మందికి బంధవిముక్తి కల్పించారు వారిలో 17 మంది అతి చిన్నవయస్కులు.

ఈ శిబిరాల యజమానులు వారికి కాలవల త్రవ్వకం మొదలైన పనులు చేయిస్తూ వుండేవారు.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఆదేశాన్ని పురస్కరించుకుని యీ నెల మొదటినుండి పశ్చిమ పాకిస్తాన్ పోలీసులు యీ బానిస శిబిరాలపై దాడులు ప్రారంభించిన విషయం పాఠకులు తెలుసుకున్నారు.

ఈ శిబిరాల నిర్వాహకులలో హిందువులు కాలవలు, చెరువులు త్రవ్వించే కంట్రాక్టర్లు.

శిబిరాల వ్యవహారంపై దర్యాప్తు జరపవలసిందిగా అయూబ్‌ఖాన్ తన ఉన్నతాధికారులను ఆదేశించారు.

కాంగ్రెసేతర వాకౌట్ పంజాబ్ శాసనసభనుండి

చండీగఢ్ మే 16

పంజాబ్ శాసనసభలో నేడు రెండు గ్రామాలు వర్షాలపై జరిగిన దర్యాప్తు ముగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సర్దూల్‌సింగ్ ప్రసంగించడానికి లేవగానే ప్రతిపక్షంలోని కాంగ్రెస్ సభ్యులంతా సభలోనుండి వాకౌట్ చేసి వెళ్ళిపోయారు.

వర్షం సంబంధంలో తమ వారికి తగినంత పెద్ద సంఖ్యలో ప్రసంగించడానికి స్పీకర్ అవకాశమివ్వలేదని కాంగ్రెస్ సభ్యులు పేర్కొన్నారు. వారికి 65 నిముషాల వ్యవధియిచ్చానని స్పీకర్ సమాధానంచెప్పారు

కాంగ్రెస్ సభ్యులు ప్రారంభించిన విషయం పాఠకులు తెలుసుకున్నారు.

ఈ సమావేశం బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా నివాస గృహంలో ఆయన అధ్యక్షతన జరిగింది.

ఉదయం సమావేశానికి హాజరయిన వారిలో పశ్చిమ బెంగాల్, ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ, పశ్చిమ బెంగాల్ ఆహార మంత్రి డాక్టర్ ప్రఫుల్ల చంద్రఘోష్, ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ హరే కృష్ణమోహతాబ్, ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్, ఆచార్య జె. బి. కృపలానీ, శ్రీ పి. కె. కృష్ణమేనన్, రాజస్థాన్ మాజీముఖ్యమంత్రి శ్రీ కుంభారామ్ ఆర్యా, ఒరిస్సా జనకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యుధిష్ఠిర మహంతి, మహారాష్ట్ర జనకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ యస్. యస్. నాయక్, శ్రీ లాలాజగత్ నారాయణ్, యం. పి. హరియానాకు వున్నారు.

పశ్చిమబెంగాల్, ఒరిస్సా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఎంకాబ్, హరియానా, పంజాబ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలనుండి 100 మందికి పైగా ప్రతినిధులు, ఆహ్వానితులు ఈ సదస్సుకు విచ్చేశారు.

నూతన పార్టీకి పేరును సూచించేందుకు నిన్నటి రోజున ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ కన్వీనర్‌గా ఏర్పాటయిన సారథ్య సంఘం ప్రతిపాదించిన మూడాయిదా తీర్మానరూపే నేడు సుదీర్ఘమైన చర్చ జరిగింది.

నూతన పార్టీ "నవభారతదళ్" అన్న పేరును ఆకమిటీ సూచించింది. అయితే అది అంత బాగాలేదనీ ప్రజలలో ఉత్తేజాన్ని రేకెత్తించేదిగా లేదని సదస్సు భావించింది.

సదస్సు కొత్తపార్టీ లక్ష్య ప్రకటన ఈ విధంగా వున్నది:

"ఎలాంటి దోపిడీకి, అన్యాయానికి తావులేకుండా మానవులంతా సౌభాగ్యాన్ని సమంగా పంచుకుంటూ సమాన హక్కులను అనుభవించే సోషలిస్టు సమాజ నిర్మాణానికు పాటుపడటం మా విధిగా మేము నమ్ముతున్నాం.

"అలాంటి సమాజాన్ని ప్రజాతంత్ర రాజ్యాంగ పద్ధతులద్వారా స్థాపించాలని మేము విశ్వసిస్తున్నాం.

"ఈ లక్ష్యసాధనకు భారతీయ క్రాంతిదళ్ అనే అఖిల భారత రాజకీయ పార్టీనినిర్మించాలని మేము తీర్మానించాం."

ప్రజామోదం పొందగలిగిన, శక్తివంతమైన పరిపాలను కలుగజేయాలనీ, ప్రజలందరి జీవిత ప్రాథమిక అవసరాలను తీర్చాలనీ, ఉద్యోగ అవకాశాలను పెంపొందించాలని కూడా దాని లక్ష్య ప్రకటనలో పేర్కొనబడింది.

పార్టీ కార్యక్రమాన్ని నిబంధనావళిని తయారు చేసేందుకు, అన్ని రాష్ట్రాలలోనూ పార్టీ శాఖలను నెలకొల్పేందుకు, నిబంధనావళిని, కార్యక్రమాన్ని ఆమోదించేందుకు; కార్యదర్శివర్గాన్ని, కార్యవర్గ కమిటీలను ఎన్నుకొనేందుకుగాను 3 మాసాల లోపుగా ప్రతినిధుల మహాసభను ఏర్పాటు చేసేందుకు, నూతన కమిటీ ఎన్నికయేంతవరకు తాత్కాలిక కార్యవర్గ కమిటీగా వ్యవహరించేందుకుగాను ఒక కమిటీని నియమించాలని నారథ్య సంఘం సూచించింది.

సంగీత విద్వద్గోష్ఠి

ఢిల్లీలో త్యాగరాజ ఉత్సవాల సందర్భంలో

న్యూఢిల్లీ, మే 16

త్యాగరాజు స్వామి వర్ధంతి ఉత్సవం సందర్భంలో రెండు రోజులుగా యిక్కడ జరుగుతున్న విద్వద్గోష్ఠి నేడు ముగిసింది. ఈ గోష్ఠిని సంగీత నాటక అకాడమీవారు ఏర్పాటు చేశారు.

అకాడమీ చైర్మన్ జనరల్ శ్రీ వి. కె. నారాయణ మేనన్ గోష్ఠికి అధ్యక్షత వహించారు.

మద్రాసులోని కర్ణాటక సంగీత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావు త్యాగరాజుగారు, పురందర దాసుగారు సరోజినీగారు ఒక ప్రసంగ వ్యాసం పఠించారు

ఉదయభాను, ఓలేటి వంటివారు తమ పాటలు పాడి సమాజాన్ని సంస్కరించి బాగుచేస్తున్న వారే నని ఆయన చెప్పారు.

సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ టి. ఎల్. వెంకటరామయ్యర్, త్యాగరాజులవారు సంగీత కళకు గొప్ప సేవచేశారని, అమూల్యమయిన సంగీత సాంప్రదాయాన్ని నెలకొల్పి, మన జాతికి గొప్ప సేవచేశారని చెప్పారు.

విన్నర్మాతి శ్రీమతి యం. యల్. వసంతకుమారి గానకచ్చేరి జరిగింది. 'జగదానందకర 'తనయుని' అనే స్వామివారి కీర్తనలను ఆమె వీరవసంత చెంచు కాంభోజి రాగాల్లో పాడి శ్రోతల్ని మంత్రముగ్ధుల్ని చేశారు.

నేషనల్ బుక్ ట్రస్టువారు యీ ఉత్సవం సందర్భంగా త్యాగరాజస్వామి జీవిత చరిత్ర గ్రంథాన్ని ప్రచురించారు దీనిని ప్రొఫెసర్ సాంబమూర్తి అనే సంగీత విద్వాంసుడు రచించారు.

న్యూఢిల్లీ, మే 16

జూలై అయిదవ తేదీనుండి 20 వ తేదీ వరకు జరిగే మాస్కో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో దాదాపు చలన చిత్రపోటీలలో న్యాయమూర్తులలో ఒకరుగా ప్రముఖ సినీతార శ్రీమతి నర్గిస్ ఎన్నికైనారు.

విద్యార్థి రాజకీయ పాఠశాల

మే 24 నుండి జూన్ 1 వ తేదీవరకు హైదరాబాద్‌లో

ప్రిన్సిపాల్ : శ్రీ మొహిత్ సేన్

అధ్యాపకులు : శ్రీ నీలం రాజశేఖరరెడ్డి
శ్రీ కింభంపాటి సత్యనారాయణ
శ్రీ శారదా మిత్రా

(అఖిలభారత యువజన సమాఖ్య అధ్యక్షులు)

భోజన వసతులకుగాను ప్రతి విద్యార్థి రోజు కొక రూపాయి చెల్లించాలి.

విద్యార్థులు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యాలయం: హిమాయత్‌నగర్ (గోల్కొండ మసీదు సమీపంలో) హైదరాబాదుకువస్తే స్కూలు ప్రదేశానికి వెళ్ళగలరు.

ఉత్తరప్రత్యుత్తరాలకు పై ఎడ్రెస్‌కు వ్రాయండి.

హైదరాబాద్, 16—5—67. ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి.

ప్రధానమంత్రి
కరువు సహాయనిధికి విరాళమివ్వండి

మందులు, దుస్తులు, టిన్నులలో నిలవచేసిన ఆహార పదార్థాలు మున్నగు వాటిని విరాళంగా ఇచ్చినట్లయితే అవి గమ్యస్థానానికి ఉచితంగా విమానంలో రవాణా చేయబడుతాయి.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను రాష్ట్రాల రాజధాని నగరాలలోని ఇండియన్ ఏర్‌లైన్స్ ఆఫీసులందు తెలుసుకోవచ్చు. తపాలా, రైల్వే అవాయవన్ను, కన్సైన్మెంట్ విషయాలలో రియాయతీలుకూడా వుంటాయి.

ప్రధానమంత్రి కరువు సహాయక క్యాబినెట్ సెక్రటేరియట్, రాష్ట్రపతి భవన్, న్యూఢిల్లీ.

విశాలాంధ్ర

చరిత్రాత్మకమైన ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభ

రాష్ట్రంలోని సుమారు 40 లక్షల ఎకరాల బంజరుభూమిని భూమిలేని పేదలకువ్యవసాయకార్మికులకు వెంటనే పంచాలనీ, పట్టాలు యివ్వాలనీలేనిపక్షంలో రాష్ట్రవ్యాపి తపోరాటాన్ని ప్రారంభించుతామని పెదవడ్లపూడిలో జరిగిన ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయకార్మిక ఎనిమిదవ మహాసభ ఒక ప్రధాన తీర్మానం ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ కార్మిక, కర్షక ఉద్యమంలో ఈమహాసభ నిర్ణయం ఒక చరిత్రాత్మకమైన ఘట్టం కాగలదనీ, ఆంధ్ర ప్రజాతంత్ర ఉద్యమంలో ఒక పెద్ద మలుపు తీసుకురాగలదనీ ఈ మహాసభకు 19 జిల్లాలనుండి వచ్చిన 1255 మంది ప్రతినిధులు ప్రదర్శించిన పోరాట సంసిద్ధత, దీక్షలను బట్టి చెప్పవచ్చు.

20 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పాలకులు భూమి సమస్యను పరిష్కరించలేకపోయారు భూసంస్కరణల పేరిట బూటకపు చట్టాలను కొన్నింటిని చేశారు. కాని ప్రభుత్వ లెక్కలను బట్టే, ఈనాటికీ గ్రామీణ సంపదలో ప్రధానమైన భూసంపద కొద్దిమంది చేతులలో పోగుబడి ఉంది. వ్యవసాయరంగంలో సమూలంగా తీసుకురావలసిన సంస్కరణలను ఈవిధంగా నిర్లక్ష్యంచేసిన ఫలితంగానే నేడు మనదేశం అతి విషమమైన ఆహారపరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకవైపున కరువుకాటకాలు, మరొకవైపున విదేశాల నుండి ఆహారధాన్యాలను బిచ్చమెత్తుకొనే దుర్గతి కాంగ్రెస్ పాలకులు దేశానికి తెచ్చిపెట్టారు.

ఈమౌలిక సమస్యను కాంగ్రెస్ పాలకులు పరిష్కరించకపోవడానికి కారణం ఒక్కటే పారిశ్రామికరంగంలో గుత్తపెట్టుబడిదారుల ప్రయోజనాలకు వారు ఏవిధంగా ప్రాతినిధ్యం వహించుతున్నారో! గ్రామసీమలలో భూస్వామ్యవర్గాల ప్రయోజనాల రక్షణకేవారుపూనుకున్నారు సక్రమమైనభూసంస్కరణలనుఅమలుజరిపి ఈ భూమి కేంద్రీకరణను నిర్మూలించక పోవడమేకాక దేశం మొత్తంపై ఉన్న సుమారు 2½ కోట్ల ఎకరాల బంజరు భూములను భూమిలేని పేదలకు, వ్యవసాయ కార్మికులకు ఈనాటికీ పంచి యివ్వకుండా, సాగుచేస్తున్నవారికి పట్టాలు ఇవ్వకుండా భూస్వాముల గీచిన గీటుదాటకుండా కాంగ్రెస్ పాలకులు వ్యవహరించుతున్నారు

ఆంధ్రప్రదేశ్‌లో సాగుకు లాయకైన 40 లక్షల ఎకరాల బంజరు భూమిని పంచుతామని ఎప్పటికప్పుడు వాగ్దానాలతో పొద్దుపుచ్చుడంతప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు వీటిని పంచిన పాపాన పోలేదు సరికదా తున్నారు.

రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో పేద ప్రజలు, వ్యవసాయ కార్మికులు కష్టించి సాగుచేసిన బంజర్లనుండి వారిని వెళ్ళగొట్టి రాజకీయ బాధితులపేర తమ పక్షంవారికి కట్టబెట్టి రాజకీయ స్వార్థప్రయోజనాలను నెరవేర్చుకుంటున్నది మాజీసైనికుల పేరుతో, ప్రభుత్వ పింఛను దార్ల పేరుతో పేదలు సాగుచేసిన భూములను లాగుకుంటూంది లేదా విపరీతమైన పెనాలీలు, నీటితీరువా జరిమానాలు విధించి వారిని ముప్పుతిప్పలు పెడుతూంది అంతేకాక రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల్లోని శిరాయిజమా, బంచరాయి, పోరంబోకులు, నక్సాలు జిల్లాలోని పెదవడ్లపూడి మహాసభలో రాష్ట్ర కార్యదర్శి తమ్మారెడ్డి నరసింహం ఆరోపించారు.

పశ్చిమ బెంగాల్‌లో ఐక్య సంఘటన ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ రాష్ట్రానికి ఆహార పదార్థాల సరఫరా విషయమై కేంద్రం సహాయ నిరాకరణం చేస్తూంది.

ప్రతినెలా 15 వేల టన్నులు బియ్యం సంపడానికి కేంద్రం ఒప్పుకుంది. కాని రెండు వారాలు గడిచిపోయినా ఆ బియ్యం ఇంతవరకు చేరలేదు.

సంయుక్త సంఘటన ప్రభుత్వం రాష్ట్రంలోని పంటల పరిస్థితి వగైరాలను పర్యాలోచించి ప్రభుత్వ ధాన్యసేకరణ ధరను హెచ్చించడానికి నిర్ణయించింది. అయితే ఆ నిర్ణయాన్ని కేంద్రం ఆమోదించాలి. ఆ నిర్ణయాన్ని తెలియబరచి అప్పుడే నెలగడిచింది. అమూల్యమైనకాలం వ్యర్థం అయిపోతూంది. ధాన్యం ధర పెరుగుదల నష్టాన్ని పూర్తి చేయడానికిసబ్సిడీ ఇవ్వనని నిరాకరించింది.

నియమం కేంద్రం పశ్చిమబెంగాల్‌కు 14 లక్షల టన్నుల గోధుమలు, 8 9 లక్షల టన్నుల బియ్యం అందచేసింది. ఈ ఏడాది పంటలు మాత్రం బాగులేవు. అయినా 1 లక్ష 90 వేల టన్నుల బియ్యం 9 లక్షల టన్నుల గోధుమలు మాత్రమే ఇస్తానంది. కేంద్రం విడికాలనుంచి నియమం లాగే ఈ ఏడాదీ కోటి టన్నుల ఆహార పదార్థాలు తెప్పించుకుంటున్న విషయం గుర్తుంచుకొన్నప్పుడు ఈ కక్ష వాదితనం అర్థం అవుతుంది.

నెలకు 75 వేల టన్నుల గోధుమలు పంపుతానన్న కేంద్ర వాగ్దానంమాత్రం నెరవేర్చబడలేదు, రెండు నెలలుగా ఎదురుచూడాల్సి, దానికి తోడు రెండు వారాలుగాబియ్యంరాదాయాలేదు.

రాష్ట్ర ఆహార మంత్రి, కేంద్ర ఆహార మంత్రికి ఆహార సరఫరాలకై వ్రాసిన జాబులకు సమాధానం లేదు.

పట్టబద్ధ రేషనింగు అమలు జరుపుతున్న ప్రాంతాలకినెలకు 28 వేల టన్నుల బియ్యం కావాలి ఆ ప్రాంతాలకు కావలసిన బియ్యం సరఫరా కేంద్రం ఇవ్వడానికి ఒప్పుకోలేదు. కేవలం 15 వేల టన్నులు ఇస్తానంది.

ఈ దశలో రాష్ట్ర ఆహారమంత్రి దోవ తీసుకొని ఒరిస్సా ప్రభుత్వంతో సంప్రతింపులు నడిపేశు. ఒరిస్సా ప్రభుత్వం లక్ష టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పుకొంది. అయితే, దానికి ప్రత్యామ్నాయంగా కేంద్రం గోధుమలు ఇవ్వడానికి అంగీకరించాలి. ఆ విషయం గురించి కేంద్రానికి తెలుపగావారు గోధుమలిచ్చి ఒరిస్సా నుంచి బియ్యం తీసుకోడానికి సుముఖత కనబరచారు. కాని. ఆ బియ్యం పశ్చిమ బెంగాల్‌కు పంపేటందుకు సుముఖంగా లేని తెలుస్తూంది.

ఈనాటి ఆహార పరిస్థితికి గత కాంగ్రెసు ప్రభుత్వం బాధ్యత

సంయుక్తసంఘటన ప్రభుత్వం ఏర్పడ్డాకగాని వెనుకటి కాంగ్రెసు ప్రభుత్వం ధాన్యసేకరణ విషయంలో కనబరచిన నిర్లక్ష్యం బయటపడలేదు. నియమం పశ్చిమబెంగాల్‌కి రెండున్నర లక్షల టన్నుల బియ్యం సేకరించి వుండగా ఈ ఏడాది అదే కాలానికి 43 వేల టన్నులే సేకరించారు.

పశ్చిమబెంగాల్‌లో మిల్లులు సాలీనా 8-10 లక్షల టన్నుల బియ్యం తయారుచేస్తున్నాయి. వాటినుంచి 50 శాతం లెవీ వసూలు చేయడానికి ప్రభుత్వ నిర్ణయం. ఈఏడాది పంటలు చెడినా మిల్లుల వుత్పత్తి లక్షటన్నులకు లోపే నంటే నమ్మశక్యం కాదు. నియమం వాని వుత్పత్తికి లక్షల టన్నులకన్న ఎక్కువే. ఏలెక్కన గత కాంగ్రెస్ ప్రభుత్వం 43 వేల టన్నులే సేకరించి వూరుకుంటే అర్థంకాదు. రాష్ట్రంలో కాంగ్రెసు ఈవిధంగా ఆహార లోపం సృష్టించి ఇప్పుడు ఆ లోపాన్ని పూడ్చుగలిగిన ఐక్య సంఘటన ప్రభుత్వాన్ని ఇబ్బందుల పెట్టే ప్రయత్నంలో వుంది.

ఈనాడు బంగాళాఖాతం మీద తీరాలలో ఆహార పరిస్థితి బాలభయంకరంగా వున్నదని త్వరలో ఆహార సరఫరా జరగకపోతే కరువు పరిస్థితి ఏర్పడగలదనీ వార్తలు వస్తున్నాయి.

మేదినీపూర్ జిల్లాలో గ్రామీణ పేదప్రజల దోపిడి

గడచిన వారం పదిహేనురోజులలో మేదినీపూర్ జిల్లా గడ్‌బేతా తాలూకాలో అయిదు గ్రామాల ప్రజల దోపిడి తీసుకొని దొంగతనంగా తరలించుకొని పోతున్న బియ్యాన్ని నిలవరించి ప్రభుత్వం నిర్వయించిన ధరలకు అమ్మించిన వార్తలు వచ్చాయి. దీనితో ఆ ప్రాంతాలలో అత్యధిక కోపావేశం వ్యాపించింది.

నలవన ప్రాంతంలో, మోహన్‌పూర్, బాలికా, గోయల్‌రోడ్, గడ్‌బేతా పట్టణాలలో బియ్యమూ, గోధుమలూ దొంగ రవాణా చేయబడుతూంటే ప్రజలు నిలుపు చేసి వెంటనే రాజకీయ పార్టీల నాయకులకూ, పోలీసు అధికారులకూ తెలియబరచారు సమయం ప్రభుత్వం నిర్వయించిన ధరకు అమ్ముతున్నామని ప్రకటించారు. ఈ ప్రదేశాలన్నింటా పిల్లలు తమ ఇష్టం వచ్చినదే సరుకు అమ్ముతున్నట్లు ధర మీటరుపట్టా రకీదు లివ్వారు.

నలవనం అన్నదోట ఇది ప్రారంభం అయింది. ఇది గడ్‌బేతాకు 20 మైళ్ళ దూరంలో వుంది.

ఇక్కడ ఓ రాత్రివేళ వ్యవసాయకూలీలు మీదుగా బళ్ళ నిండుగా రవాణా చేయబడుతున్న బియ్యం బస్తాలు పట్టుకున్నారు. ఆ వార్త రాత్రి 2 గంటలకు గడ్‌బేతా చేరింది. ఆ విధంగా పట్టుకున్న వానిలో ఒక బండిని నగరంలో వూరేగించారు. తర్వాత నలవనం, గడ్‌బేతా నగరాలు రెండింటా వర్తకులు నష్టమైన ధరకే బియ్యం అమ్మకం నాగించారు.

ఇప్పుడు గ్రామాలలో కూడా ఈ హెచ్చరిక వినిపించింది. ఓ పూట్లో రెండు బళ్ళలో గోధుమలు దొరికాయి. ఈ వార్తలు వ్యాపించిన కొద్దీ ప్రజలు హుషారుగా కావలాలు పేస్తున్నారు. వర్తకులు జాగ్రత్తగా వుంటున్నారు.

ఆహార సరఫరా విషయంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం యెడ కేంద్రం సహాయ నిరాకరణ

ఐక్య సంఘటన ప్రభుత్వంచే విధానాల పునరాలోచన

మార్గాంతరాలతై మంత్రివర్గం ఆలోచన

ఈ నెల 11 వ తేదీన పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం సమావేశమయి ఆహార సేకరణ విషయమై తాము అంతవరకూ అనుసరించిన విధానాలు విఫలమయినట్లు నిర్ణయించింది. మంచిమాటలతో, దేశభక్త ప్రజావరాల బోధనలతో జోలికోరాయల్ని ఒప్పించి ధాన్యం సేకరించాలనే మొదటి ప్రయత్నం విఫలమయింది. దాని వలన అనుకున్న ఫలితం కలగలేదు. ఇంక దట్టం రీత్యా లభ్యం అవుతున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఎంత లక్ష్యం పూర్తి చేయడానికై కార్యక్రమం తీసుకున్నట్లు తెలుస్తూంది.

ఐటాసీల ఎగుమతులపై ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నిషేధం

లక్నో, మే 15

రాష్ట్రం వెలుపలకు ఐటాసీల తరలింపును నిషేధిస్తూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది

ధరల పెరుగుదలను అరికట్టేందుకు, రాష్ట్రంలో తయారైన ఐటాసీలను రాష్ట్రి అవసరాలకే వినియోగించేందుకు వీలుగా రాష్ట్రి ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.

గుంటూరులో దేశోద్ధారకుని శత జయంతి

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యాన సభ ఏర్పాటు

గుంటూరు, మే 15

గుంటూరు పట్టణం బజారులోని గుంటూరు పత్రిక కార్యాలయంలో ఈనెల 12 వ తారీఖున దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు శతజయంతి ఉత్సవ సభ జరిగింది.

గుంటూరు పత్రికాసంపాదకులు శ్రీ తెమిలి సుబ్బయ్యగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ సుబ్బయ్యగారు భారతదేశం పత్రిక సంపాదకులు. శ్రీ పారంగు వరహాలరావు జనసంఘ్ పత్రిక సంపాదకులు శ్రీజి.వి.ఎల్. నరసింహారావు దేశోద్ధారకుని గుణగణాలను ప్రస్తుతిస్తూ ఆంధ్ర గ్రంథమాల ఆంధ్ర పత్రికకు దాదాపుంచి ఆంధ్రజాతికి ఎంతో సేవ చేశారని అన్నారు.

అస్పృశ్యతను వ్యక్తిగా నిర్మూలించవచ్చునని. ఆంధ్రదేశంలో ప్రథమంగా దీనిపని చేసినది శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారే నని చెబుతూ, ఎందరో ఈనాటి ప్రముఖ రచయితలు, పత్రికా సంపాదకులు ఒకనాడు ఆంధ్రపత్రిక కార్యాలయంలో పనిచేసినవారే నని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం దేశోద్ధారకుని పేర స్టాంపులు ముద్రించాలని కోరుతూ తమ నివాసు లర్పించారు. (వి. వి.)

ఎయిర్ మార్షల్ అర్జున సింగ్‌కు ఇంగ్లండ్ ఆహ్వానం

న్యూఢిల్లీ, మే 16

ఇంగ్లండులోని క్రాన్‌వెల్ రాయల్ ఎయిర్ ఫోర్స్ కళాశాలవిద్యార్థుల విద్యాకాలాన్ని పరికరించడానికి, సైనిక వందనం స్వీకరించడానికి ఈనెల 26 వ తేదిన రావలసిందిగా ఎఫ్ ఎయిర్ మార్షల్ అర్జునసింగ్ ఆహ్వానించబడ్డారు. ఈ సంస్థలో శిక్షణ పొందిన విదేశీ భారతీయ పైలెట్ బృందంలో ఎయిర్ మార్షల్ అర్జునసింగ్ కూడా వున్నారు.

బ్రిటిషేతర విమానాధికారిని సైనిక వందనం స్వీకరించమని కోరడం చెప్పుకోదగిన విషయం.

రాయల్ ఎయిర్‌ఫోర్స్ మార్షల్ సర్ ఎవ్రోట్ ఈ ఆహ్వానాన్ని మార్షల్ అర్జునసింగ్‌కు అందజేశారు.

ప్రభుత్వ సెక్యూరిటీలభించని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

హైదరాబాద్, మే 16

జీవితబీమా సంస్థకు 40 లక్షలకోసం మునిసిపల్ కార్పొరేషన్ పెట్టిన ధరఖాస్తును భీమా సంస్థ తిరస్కరించలేదని, అసలు మునిసిపల్ కార్పొరేషన్ ఆ సంస్థనుంచి అప్పుతీసుకునే స్థితిలో లేదని ఇక్కడ జరిగిన మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో మేయర్ శ్రీ అక్బర్‌అలీ ఖాన్ స్పష్టం చేశారు

భీమాసంస్థ నుంచి రుణమివ్వాలని పొందాలని, మార్చినెలాఖరులో ఒక తీర్మానం చేశారని. కాని రాష్ట్ర ప్రభుత్వం సెక్యూరిటీగా వుండాలనేది భీమాసంస్థల షరతులనీ అక్బర్ అలీ తెలియజేస్తూ, సరైన సమయానికి సెక్యూరిటీ సంపాదించడం అసాధ్యమైనదని, అప్పు మురిగిపోయినదని వివరించారు.

మిశ్రమ మొక్కజొన్నపై సంకర విత్తనం ప్రాధాన్యం

న్యూఢిల్లీ, మే 14

మొక్కజొన్న పంట పండించడంలో ఇటీవల విత్తనాలను ఉపయోగిస్తున్న మొక్కజొన్న విత్తనాల ఉత్పత్తిదారులు అనేకరకాల మిశ్రమ మొక్కజొన్న విత్తనాలను తయారు చేస్తున్నారు. సంకర జాతి విత్తనాలంటే ఇవి యెక్కువగా రాయితీ యిస్తున్నాయి.

విత్తనాల ఉత్పత్తి వాటా తేలిక గానూ సంకరజాతి విత్తనాలకంటే మిశ్రమ జాతి విత్తనాలు మేలు అయినవి ఉపయోగకరమయినవి.

సంకరజాతి పంట పండించడానికి రైతు ఏటా కొత్త విత్తనాలను కొనాలి.

అయితే యీ మిశ్రమ పంటను రైతు పండించే వచ్చే సంవత్సరానికి దాని విత్తనాలే ఉపయోగించవచ్చు.

రాష్ట్ర వ్యవసాయ కార్మిక మహాసభకు శ్రీ సత్యపాల్ డాంగ్ సందేశం

పెదవడ్లపూడి, మే 14

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రెండవ మహాసభ జయప్రదం కావాలని పంజాబ్ స్థానకసంస్థలమంత్రి శ్రీ సత్యపాల్‌డాంగ్, కేంద్ర కార్మికశాఖామంత్రి శ్రీ జి. యస్. బాషీ, శ్రీ టి. యస్. యూ. పత్రికా సంపాదకులు శ్రీ నరసింహారెడ్డి అభినందన సందేశాలు పంపించారు.

ఆసి పంపకం తగాదాలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు

హైదరాబాద్, మే 16

చిత్తూరుజిల్లా మిడుంపల్ గ్రామంలో ఒక వ్యక్తిపై మరొకడు తుపాకీతో కాల్చి తీవ్రంగా గాయపరిచిన సంఘటన నేడు పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు తెలియవచ్చింది.

ఆసి పంపకం విషయంలో వచ్చిన తగాదాల వల్ల ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది.

తంతి ప్రసార ఏర్పాట్ల పునర్వ్యవస్థీకరణ

టెలిగ్రాఫ్ సిబ్బంది విజ్ఞప్తి

విజయవాడ, మే 15

ఆంధ్ర ప్రదేశ్‌లోని సుమారు తంతి ప్రసార యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించాలని నిన్న ఇక్కడ అఖిలభారత టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యాన జరిగిన సుమారు తంతి నిర్వాహక సిబ్బంది సమావేశం కోరింది.

ప్రస్తుత పద్ధతి ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని తంతి ప్రసారానికి చెందిన సాంకేతికమైన పాలన నిర్వహణ బాధ్యతలు హైదరాబాద్ టెలిగ్రాఫ్ ఇంజనీర్ల చేతిలో వున్నాయని, ఇవి ఇంకా పరిపాలన ప్రజా ఆవసరాలను తీర్చడంలో సమస్యలు చిక్కులు ఎదురౌతున్నాయని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ఈ పరిస్థితి దృష్ట్యా విజయవాడ ప్రధాన కేంద్రంగా ఆంధ్రలోని కాకినాడ, గుంటూరు నెల్లూరు లలో ఒకే లాంగ్ డిస్టెన్స్ డివిజన్‌లో చేర్చవలసిందిగా సమావేశం కోరింది.

తమ కోర్కెలు ప్రజల దృష్టికి తీసుకొని వచ్చేందుకై జూలై 1వ తేదీన కోర్కెల దినాన్ని పాటించాలని సమావేశ సభ్యులు నిర్ణయించినట్లు తెలిపారు.

కేరళ గవర్నరుగా శ్రీ విశ్వనాథన్ ప్రమాణ స్వీకారం

తిరువనంతపురం, మే 15

కేరళ గవర్నరుగా శ్రీ వి. విశ్వనాథన్ ఎంజీ ఉదయం దర్బారులో పదవీ స్వీకారం చేశారు.

నాగార్జునసాగర్ రెండవదశకు మహారాష్ట్రప్రభుత్వ అభ్యంతరం

న్యూఢిల్లీ, మే 15

నాగార్జునసాగర్ డామ్ ఉత్పాదక శక్తిని పెంచే సమస్యపై కేంద్ర ప్రభుత్వానికి మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిరసనను ప్రకటించినట్లు తెలియవస్తున్నది.

నాగార్జునసాగర్ డామ్ ఉత్పాదక శక్తిని పెంచడమంటే, 1963 లో పార్లమెంటులో కేంద్ర ఇరిగేషన్ మంత్రి చేసిన ప్రకటనకు విరుద్ధంగా వ్యవహరించడమేనని మహారాష్ట్ర ప్రభుత్వం వాదిస్తున్నది. గోదావరి నదీ జలాలతరలింపు వివాదం, కృష్ణా-గోదావరి నదీ జలాలను తరిగి కేటాయించే సమస్య పూర్తి పరిష్కారం అయేవరకు నాగార్జునసాగర్ రెండవ దశ పనికేంద్రం అనుమతించబోమని అయన అన్నారు.

తుంగభద్ర రేగులేటింగ్ అథారిటీ పరిధిలో ఉన్నప్రాంతాలలో యాసాయికి శెనగపిండి విత్తనం అమ్మడం తన పథకం ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో విలేకరులతో శ్రీ కరుణానిధి పై విధంగా అన్నారు.

కాశ్మీర్‌లో సగం ధరకు గోధుమలను అమ్మేందుకు వీలుగా కేంద్రం సబ్సిడీ ఇస్తున్నదని, ఇలా చేయకపోతే అక్కడి ప్రజలు పాకిస్థాన్‌తో చేరకుండాపోతారేమోనన్న భయంతో కేంద్రం ఇలా చేస్తున్నట్లు తాను భావిస్తున్నానన్నారు. తమిళనాడు ప్రజలు హిందీ, కామన్ లాంగ్వేజ్‌లను వ్యతిరేకించడానికి ఎంతకాలం పడుతుందో అని అయనన్నారు.

బొంబాయిలో 'శివసేన' సాగిస్తున్నదుండగాలను ఆయన నిశితంగా విమర్శించారు.

మరికి వాళ్ళే విమర్శించే పేద ప్రజలు కొంతమంది చౌక ధరలకు ధాన్యాన్ని సరఫరా చేస్తున్నందుకు కృతజ్ఞతా చిహ్నంగా మంత్రి శ్రీ కరుణానిధికి ఈ సభలో వెండితో తయారు చేసిన ఒక జ్ఞాపికనాయిని సమర్పించారు.

అభివృద్ధి కార్యక్రమాల సత్వర అమలు

కాంగ్రెసేతర ప్రభుత్వాలు చేబట్టాలని మచులిమాయే ప్రకటన

కలకత్తా, మే 15

దేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు తమ అభివృద్ధికర కార్యక్రమాలను వెంటనే అమలుజరపాలని యస్.యస్. వి.నాయకుడు శ్రీ మచులిమాయే నేడిక్కడ చెప్పారు.

కాంగ్రెసేతర ప్రభుత్వం పాలించిన అభివృద్ధి గమనంపై యిక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో అసంతృప్తి ప్రకటించారు.

పారిశ్రామిక రాష్ట్రమైన పశ్చిమ బెంగాల్ వంటి చోట్ల పారిశ్రామిక వివాదవస్తువులో అమ్యుదయకరమైన నవరణలు తేవాలనీ, ట్రేడ్ యూనియనును యజమానులు విరుద్ధంగా గుర్తించేట్లు కూడా నవరణ ప్రవేశపెట్టాలనీ చెప్పారు.

పంచ్ లోక్‌సభ ఉపఎన్నికలలో కాంగ్రెసును పూర్తిగా తుడ్చివేయబట్టి, గుర్కాతిప్పులు దానికి వీలులేకుండా చెయ్యాలని అన్నారు.

పార్లమెంటులో ప్రతిపక్షాల ఐక్యతను దిగ్గుజేకృత మొర్పడానికి కృషిచెయ్యాలి తర్వాతనే కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూల్చడాయలేవని అన్నారు.

ఐక్యసంఘటన పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కూల్చడానికి పశ్చిమబెంగాల్‌లోని గుత్త పెట్టుబడిదారీసంస్థలు కేంద్రంపై వత్తిడి తీసుకువచ్చే అవకాశం కలదని చెప్పారు. ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని రక్షించుకోడానికి. గుత్త పారిశ్రామిక సంస్థలముందు, ఇతర విచ్ఛిన్న కారుల ముందు మోకాళ్లను సంచిత పరచాలని చెప్పారు.

చిలకల్‌గూడా యువజనసంఘశాఖ కొత్తకార్యవర్గం

హైదరాబాద్, మే 15

హైదరాబాద్ ప్రజాస్వామిక యువజన సంఘం చిలకల్ గూడాశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక గత ఆదివారంనాడు జరిగింది. ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షులు: శ్రీ యం. ఏ. రజాక్, ఉ. అధ్యక్షులు: శ్రీ కె. హనుమంతరావు ప్రధాన కార్యదర్శి: పుష్పరాజ్; సంయుక్త కార్యదర్శి: శ్రీ సందమూర్; కోశాధికారి: మిస్. జాకిరా కవాడీ.

కార్యవర్గ సభ్యులు: బాలకృష్ణ, సి. రామచందర్ యస్. రామచందర్, యం. వి. సుమూర్, అంజన్న, పాల్ థామస్. (వి. వి)

అసలు జరపాలని సిరియా కోరినట్లు తెలుస్తున్నది.

అరబ్‌రిపబ్లిక్ సాయుధ బలగాలు సిరియాలో లేకపోయినప్పటికీ, సిరియాలో రెండవరంగం ప్రారంభించడంద్వారా అరబ్ రిపబ్లిక్ సిరియాను తోడ్పడుతుందని భావించబడుతున్నది.

ఎరస్పర రక్షణ ఒప్పందాన్ని అమలు జరపడానికి అరబ్‌రిపబ్లిక్ కృతనిశ్చయంతో వున్నదని, కీలకై దర్యాప్తు జరుగుతున్నదని "అల్‌అహ్రామ్" పత్రిక నిన్న ప్రకటించింది ఇజ్రాయిల్ గనుక దాడిజరిపితే దాని అరబ్ సమిష్టి యుద్ధం ప్రారంభిస్తానని సిరియా ప్రకటించింది.

అరబ్ రిపబ్లిక్, సిరియా సైనికసన్నద్ధత

సిరియాపై దాడికి ఇజ్రాయిల్ కాలుదువ్వుతున్న ఫలితం

కైరో, మే 16

సిరియాపై దాడికి ఇజ్రాయిల్‌చేసిన బెదిరింపుల మూలంగా ఐక్యఅరబ్‌రిపబ్లిక్, సిరియాలు సర్వసన్నద్ధంగా ఉండవలసినదిగా తమ సైన్యాలను ఆదేశించాయి

ఉభయదేశాల సైన్యాలకు కలవులు రద్దు చేయబడినాయి. రిజర్వు బలగాలన్నీ సన్నద్ధంగా మోహరించి వుంచవలసిందిగా ఉభయదేశ ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చినట్లు నేడిక్కడ అధికారయుతంగా తెలియవచ్చింది.

సిరియాపై తమ దాడి ఏదో ఎదురుదాడిగా మాత్రమే ఉండదని, సిరియాను శిక్షించే కోణంలోనే ఈ దాడి సాగుతుందని బెదిరిస్తూ ఇజ్రాయిల్ నాయకులు ఇటీవల చేసిన ప్రకటనను పురస్కరించుకొని ఈ సైనిక సన్నద్ధత జరిగింది.

పాలస్తీనా విముక్తి సైన్యం సిరియా భూభాగంలో తమ్మిర దాడులు సాగిస్తున్నందున తాము సిరియాపై దాడికి పూనుకుంటామని ఇజ్రాయిల్ నాయకులు బెదిరించారు.

సిరియా - ఇజ్రాయిల్ సరిహద్దులో ఉద్రిక్తత పెరుగుతున్నందున జి. రామప్రధాన కార్యదర్శి ఉథాంట్ అంతకుముందు తమ ఆందోళన ప్రకటించారు.

ఇది ఇలావుండగా ఐక్య అరబ్ రిపబ్లిక్ ఉప సైన్యాధిపతి ఫీల్డ్‌మార్షల్ వాకీంఅమర్ ఉన్నత సైనికాధికారులతో అనేక సమావేశాలు జరిపారు సిరియాపై దాడికి ఇజ్రాయిల్ సమకట్టిన దృష్ట్యా. పెంటగాన్ సైనిక పథకాలను సమన్వయం చేయడానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ సాయుధ బలగాల అధిపతి జనరల్ మహమ్మద్ షాఫీ దమాస్కస్ వచ్చారు.

సిరియాపై ఇజ్రాయిల్ దాడిచేస్తే నిస్సందేహంగా ఐక్య అరబ్ రిపబ్లిక్ తోడ్పడం కలిగించుకుంటుందని రాజకీయ వర్గాలవారు చెప్పారు.

కైరో పరిసర జిల్లాలలో నిన్న ఉదయం సైనిక సందడులు బాగా హెచ్చుగా ఎంచి.

ఐక్య అరబ్ రిపబ్లిక్ - సిరియాల ఉమ్మడి ఎరస్పర రక్షణ ఒప్పందం అమలు అన్నా ఇప్పటివరకూ సిరియా ఇంతవరకూ ఉపయోగించుకోనలేదు. ప్రస్తుతం ఈ ఒప్పందాన్ని అమలు జరపాలని సిరియా కోరినట్లు తెలుస్తున్నది.

అరబ్‌రిపబ్లిక్ సాయుధ బలగాలు సిరియాలో లేకపోయినప్పటికీ, సిరియాలో రెండవరంగం ప్రారంభించడంద్వారా అరబ్ రిపబ్లిక్ సిరియాకు తోడ్పడుతుందని భావించబడుతున్నది.

ఎరస్పర రక్షణ ఒప్పందాన్ని అమలు జరపడానికి అరబ్‌రిపబ్లిక్ కృతనిశ్చయంతో వున్నదని, కీలకై దర్యాప్తు జరుగుతున్నదని "అల్‌అహ్రామ్" పత్రిక నిన్న ప్రకటించింది ఇజ్రాయిల్ గనుక దాడిజరిపితే దాని అరబ్ సమిష్టి యుద్ధం ప్రారంభిస్తానని సిరియా ప్రకటించింది.

గుజరాత్ లేఖ:

ప్రదేశ్ కాంగ్రెస్‌లో ముసలం

సౌరాష్ట్ర విశ్వవిద్యాలయ సమస్యపై అరుగురు కాంగ్రెస్ శాసనసభ్యుల రాజీనామా

అహమ్మదాబాద్, మే 15

సౌరాష్ట్ర విశ్వవిద్యాలయాన్ని యెక్కడ నిర్మించాలన్న వివాదం ఫలితంగా సౌరాష్ట్రంలోని భావనగర్ జిల్లాలో కాంగ్రెస్‌వాదులు రాజీనామా యివ్వడంతో గుజరాత్ ప్రభుత్వంలోనూ, రాష్ట్ర కాంగ్రెస్‌లోనూ సంక్షోభం యేర్పడింది.

భావనగర్‌లోనే విశ్వవిద్యాలయం నిర్మించాలని డిమాండ్ చేస్తూ యిక్కడ వున్న కాంగ్రెస్ శాసనసభ్యులందరూ జిల్లా, తాలూకా పంచాయితీ సభ్యులు, పౌర సంస్థల సభ్యులు రాజీనామాలు యిచ్చారు.

మూడు సంవత్సరాలపాటు ఈసమస్యపై వర్షం జరిగిన తర్వాత, రాజకోటలో విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయాలని ఇటీవల మంత్రివర్గ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. సౌరాష్ట్రలోని ఆమజిల్లాలలో అయిదు రాజకోటలోనే విశ్వవిద్యాలయం నిర్మించాలని డిమాండ్ చేశాయి. రాజకోట కేంద్రంగాపుంటుందనీ, అప్పటి సౌరాష్ట్ర ప్రభుత్వానికి యిది రాజధాని అని గూడా చెప్పారు.

అయిదు జిల్లాలు రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయాన్ని హర్షించాయి. భావనగర్‌జిల్లామాత్రం వ్యతిరేకించింది. ఇది మాజీ ముఖ్యమంత్రి శ్రీ బల్వంతరాయ్‌మెహతా జిల్లా. ఆయన యిక్కడే నిర్మించాలని అభిప్రాయపడ్డారు. అహమ్మదాబాద్‌లో జరిగే రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో యీ సమస్యను పరిష్కరించనున్నారు. భావనగర్ కాంగ్రెస్ వాదులను యీసమావేశానికి ఆహ్వానించారు. వారు మాత్రం నిరాకరించారు.

ఎంతగానో వర్షించి యీ నిర్ణయం చేశారైతు నాయకులు, ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ నాయకులు తమ సౌహార్ద సందేశాలలో తెలియజేశారు.

తమ ఐక్య సంఘటన ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల పేదరైతుల హక్కుల రక్షణకు ఏ విధంగా తోడ్పడుతున్నదీ బెంగాల్ మంత్రి శ్రీ విశ్వనాథ ముఖర్జీ ఈ మహాసభ సందర్భంలో తెలిపారు

రాజకీయ సిద్ధాంత విభేదాలతో నిమిత్తంలేకుండా వ

20 యేళ్ళ కాంగ్రెస్ రాజ్యంలో భూమికీ, భుక్తికీ నోచుకోక

బలంధరిత్రికి బలికావించి, మూర్మజలం ఒలికించి, కడుపులు నిండని కష్టజీవులు!

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక 8 వ మహాసభకు వచ్చిన పీడిత కార్మిక కర్షక వీరులలో కొందరు, వారి కష్టాలగాథలు

ఈ కాంగ్రెస్ రాజ్యంలో భుక్తికోసం కోటానుకోట్ల వ్యవసాయ కార్మికులు, పేద కర్షకులు చెమటోడ్చి పనిచేస్తున్నా కడుపులు నిండక ఆకలితో దుర్భరదారిద్ర్యంతో గ్రామీణ ప్రాంతాలలో అలమటిస్తున్నారు మరో వైపు కోటానుకోట్ల ఎకరాల బంజర్లు పడావులుగాపడి ఉన్నాయి. కొద్దిమంది చేతుల్లో అపారమైన భూసంపద కేంద్రీకరించబడిఉంది. భూసంపద, జనసంపద ఇంతఉన్నా దేశం ఆహార ధాన్యాలకోసం విదేశాలిచ్చే బిచ్చం మీద ఆధార పడే దుర్గతిలో ఉంది.

ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే సాగుకులాయకైన బంజరుభూమి 40లక్షల ఎకరాలుంది. ఈ భూమిని ఇప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచుతుందా? భూమిలేక భుక్తిలేక, ఆకలితో, రుణాల బాధలతో, భూస్వాముల పీడన క్రింద మమ్మల్ని ఎన్నాళ్ళు జీవించమంటారు? అని కాంగ్రెస్ పాలకులను ఈ కష్టజీవులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో లక్షలాది ఎకరాల బంజర్లకై ప్రత్యక్ష కార్యాచరణకు పిలుపు యిచ్చిన ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభకు వచ్చిన ఈ కష్టజీవుల ప్రతినిధులలో కొందరు చెప్పే స్వీయగాథలు వినండి.

తలారి బాల సంజన్న

(అళ్ళగడ్డ తాలూకా
కర్నూలు జిల్లా
ఎర్రగుడ్ల గ్రామం)

"మా కుటుంబానికి 4 ఎకరాల మెట్ట. 2 ఎకరముల తరి పొలం వుంది. మా కుటుంబంలో ఎనిమిది మంది మనుష్యులున్నారు. మొత్తం పొలంలో 30 బస్తాల ధాన్యం పండుతుంది. యింకొంచం ఎక్కువ పండించే అవకాశం వున్నా - వ్యవసాయానికి పెట్టుబడి లేకా - సంవత్సరం - సంవత్సరం మా కుటుంబం కీడిచి పోతూవుంది.

మేము పండించే ధాన్యం పట్టున - అరు మాసాలకు పైబడి మా కుటుంబానికి సరిపోదు. మిగత ఆరు మాసాలు మా కుటుంబం మొత్తంగా - కూలీ పనికి వెళ్ళితే తప్ప పూట గడవదు. నేను కూడా కూలీ పనికి పైనుతుంటాను

కూలీ కూడా అంతంత మాత్రంగానే యిస్తారు. సంవత్సరంలో యే కొన్ని దినాలో పనుల వత్తిడి వుంటుంది. ఆ రోజుల్లో మాత్రం మగవారికి రు. 2.50 - ఆడవారికి రు. 1.50 కూలీ యిస్తారు. మిగిలిన కాలాల్లో ఆడ, మగవారి కంతా ఎంత కష్టతరమైన పనులు కెళ్ళినా రు. 1.50 మించి కూలీ యివ్వరు.

మేము ఆరునెలలు పూర్తిగా కూలీ పైన ఆధారపడి బ్రతకాల్సివచ్చినా - పనులు దొరకక దుర్భరమవుతుంది. వ్యవసాయ పనులు లేనపుడు - మట్టి పనికి వెళ్ళి చేస్తుంటాము. 3 వేల రూపాయలు మా కుటుంబానికి అప్పుపుంది. సంవత్సరం వడ్డీకి మాత్రమే చెల్లు యివ్వగలుగుతున్నాము. అసలు మాత్రం చెల్లు యివ్వలేకున్నాము

కాన్పూర్‌లో అంతి తరాలా రాకెట్లు ఇరవై పుష్పపరిరంపబడలేదు 150 టెలిఫోన్ స్తంభాలు ఎడిపోయాయనీ అంచనా వల్ల దాదాపుగా రెండు వేలకు పైగా టెలిఫోనులు చెడిపోయాయి టెలిఫోన్ డివిజనల్ ఇంజనీరు తెలియజేశారు. వార్తా సౌకర్యాలను పునరుద్ధరించడానికి టెలిఫోను డిపార్టుమెంటు వారు కృషి చేస్తున్నారు

కరీఫ్ పంటలకు కనీస ధరలు

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 15

కరీఫ్ పంటల కాలంలో మద్దతుధరకు ధాన్యానికి క్వింటాల్‌కు రు. 42 నుండి 44 వరకు భారత ప్రభుత్వం కనీస రేటుగా నిర్ణయించింది.

దేశం అంతటా కరీఫ్ ధాన్యానికి క్వింటాల్ రు 42 లు నిర్ణయించింది.

పై నిర్ణయం ఎలిటంగా క్వింటాల్ ధాన్యానికి రు. 4/ నుండి రు. 7/ వరకు పెరుగుతుంది.

1967 - 68 సంవత్సరానికి ధాన్యం, జొన్నలు, సజ్జలు మొక్కజొన్నలు, రాగులు జనసామాన్యానికి కనీస రేట్లను ప్రభుత్వం ప్రకటించింది.

వ్యవసాయ ధరల కమిషన్ సలహా మేరకు పై కనీస ధరలు నిర్ణయించబడ్డాయి.

మొత్తం ధాన్యానికి కనీస ధరలు. ఆంధ్రప్రదేశ్ రు. 43/. మైసూరు రు. 42/, గుజరాత్ రు 44/.. హర్యానా రు 42/.. కేరళ రు 44/.. మధ్యప్రదేశ్ రు 42/ మద్రాసు రు. 43/.. మహారాష్ట్ర రు. 44/ మైసూరు రు. 41/.. ఒరిస్సా, పంజాబు రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రు. 42/.. పశ్చిమ బెంగాల్ రు. 41/. కరీఫ్ పంటల మొత్తం ధాన్యం ధర చేయాలనుకున్నారు రు 42/ లు నిర్ణయించబడింది

వ్యవసాయ సరుకుల ధరల కమీషన్ సలహా ననుసరించి ఈ రేట్లు నిర్ణయించబడ్డాయి.

ఉత్పత్తిదారులనుండి ప్రభుత్వం చేసే వాస్తవ సేకరణను ఈ ధరలు వర్తించవు గతంలోవలెనే ఇంతకన్నా ఎక్కువ ధరకే ప్రభుత్వం ఉత్పత్తిదారుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది. మార్కెట్‌లో ధాన్యం నిల్వలు పేరుకు పోయినప్పుడు మాత్రమే ప్రభుత్వం ఈ ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది.

బీహారు కరువు నిధికి రు 3.2 లక్షలు

కేరళ రాష్ట్రంలో

తిరువనంతపురం, మే 15

కేరళ రాష్ట్రంలో మే 12 వ తేదీ నాటికి బీహార్ క్షామపరిహారం నిధికి రు 3.2 లక్షలు వసూలు అయినట్లు నేడిక్కడ విడుదల చేసిన అధికార పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది

ఆర్. టి. సి. సమ్మె

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వం యీ కోర్కెలను నిరాకరించిన కారణంగా చట్ట సమ్మతంగా సమ్మె నోటీస్ యిచ్చి. యీ కార్మికులు సమ్మెకు సన్నద్ధులయినారు. ఆర్. టి. సి కార్మికులు సమ్మె ప్రారంభిస్తే ప్రజలకు విపరీతమైన యిబ్బందులు కలగనున్నాయనేది వాస్తవ యిబ్బంది. ఎక్కువగా యీ సమస్య పరిష్కారానికి పూనుకొనకుండా, కార్మిక మిక ట్రిబ్యునల్‌కు అంపి సమ్మె నిషేధించి కార్మికులను రెచ్చగొట్టే చర్యలకు పూనుకున్నది."

"ఈ మహాసభ ప్రభుత్వంయొక్క యీ నిరంకుశ చర్యను నిరసిస్తూ, యీ రవాణా కార్మికులు సమ్మె ప్రారంభించక ముందే న్యాయ సమ్మతమైన కోర్కెలను నెరవేర్చ వలసిందిగా కోరుతోంది.

"సమ్మె తప్పనిసరి అయిన పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం, ఆర్. టి. సి. కార్మికులకు అండదండగా నిలవి, వారి పోరాటం జయప్రదం కావడానికి సహాయ సహకారాలు అందచేస్తుందని యీ మహాసభ తెలియచేస్తోంది "

ఉద్యోగుల, ఉపాధ్యాయుల రిటెంచిమెంటును ఆపాలి

జనవరినెలలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ కాత్మకమైన పోరాటాన్ని నడిపిన కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల డి.ఏ.లోగల తేడాను రద్దుచేయబోయారు. కాని నాలుగు మాసాల తరవాత ఉద్యోగులను, ఉపాధ్యాయులను రిటెంచి చేయటం దురదృష్టకరం.

దీనంతటికీ ప్రభుత్వ ఎవరు చెప్పినదే కారణాలలో, రాష్ట్ర ప్రభుత్వ కోర్కెలనుంచి డబ్బు లేదు.పవర్ ప్రాజెక్టులను రిజర్వు ఫండ్లను అంగీకరించుటలేదు. అనునవి కొన్ని.

అయితే రాష్ట్ర అధికారంగా ఉన్న పరిస్థితి భారతదేశ పరిస్థితిలో భాగము. భారతదేశ ఆర్థికరంగ స్థితి పరిస్థితికి జాతీయ, అంతర్జాతీయ కారణాలనేకమున్నాయి కేంద్ర ప్రభుత్వమునాని. రాష్ట్రప్రభుత్వంగానీ ఆర్థిక సాంఘిక, ప్రాంతీయ అసమానతలను రక్షుంరచుటకు సత్ఫలితాలనిచ్చే ఎత్తుగడలను చేపట్టలేదు. తప్పనిసరి తప్పనిసరైనన్ యీ ప్రభుత్వానికి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనటానికి ఉద్యోగుల, ఉపాధ్యాయుల రిటెంచిమెంటు మార్గం కాజాలదు పైగా నిరుద్యోగ సమస్యను మరింత తీవ్రం చేస్తుంది.

అనలే నిరుద్యోగుల సంఖ్య 85 వేలకు పైగా వుండగా యిప్పుడీ రిటెంచ్‌మెంటు వలనఅసంఖ్యాకులు 40 వేలకు పెరుగుతుంది తద్వారా జీవనభృతి లేక ఆత్మహత్యలకు పాల్పడేవారి సంఖ్య పెరుగుతుంది.

ఈ రిటెంచిమెంటువల్ల విద్యారంగం మరీ గందరగోళంలో పడుతుంది. విద్యాస్థాయి దిగజారుతుంది విద్యావిస్తరణ ఆగిపోతుంది. నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్యాపథకం తుడిచిపెట్టుకుపోతుంది. పరిణామ విద్యా, వైద్య విద్యా ఎత్తుకాలు వస్తాయి పోతాయి

ఉపాధ్యాయ విద్యార్థులు నిష్పత్తి పెంచుట వల్ల విద్యార్థులను తరగతి గదుల్లో నుంచి నాయటం అవుతుందేగాని తగుపు చెప్పటం కాదు. ఇంకా విద్యాప్రమాణాలు క్రమక్షీణత రాహిత్యం పెరిగిపోతుంది.

అంతేకాకుండా 40 మంది ఉన్న వ్యవసాయ కార్మికులమైన మేము ప్రభుత్వానికి చెప్పదేమంటే ప్రభుత్వ ప్రతిపాదిక దుష్టకోవడం ఆర్థికవ్యవస్థకు - ఆర్థికసమస్యకొని అర్థత గలిగియున్న విద్యావంతులు ఉద్యోగాలు చేసి జీవనోపాధి కలిగియుండటం కూడా మన్న హక్కే. అందుకే మాకున్న హక్కులన్నీ కాలరాచి తమ ప్రయోజనాలను పెంచుకునే ఎత్తుగడలకు వ్యక్తి చెప్పనని మా విశ్వాస భవిష్యత్తును నాశనంచేసే ఏ విధమైన అభివృద్ధి నిరోధక ఎత్తుగడ్డ మేము వాగనివ్వము. ప్రతిఘటించి తీరుతాం.

మీ అభివృద్ధి నిరోధక పథకాలవల్ల ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోకుండా జాగ్రత్తగా జనతా ప్రజలను పోషించుకోవటానికి మా యావదనలను అమలు చెయ్యండి.

ఎన్నుల ఎగవేతలను అరికట్టండి.

బకాయిలను వసూలు చెయ్యండి.

ఖర్చులు, ఉన్నతాధికార్ల సర్వీసులను తగ్గించుకోండి.

జడిలేల సంఖ్యను తగ్గించి జీ. ఎ. ల సంఖ్యను పొదుపు చేయండి.

రాష్ట్ర ఆఫీసర్ల సంఖ్యను సరిపడిగా చెయ్యండి.

డైరెక్టరేటును, సెక్రటేరియట్‌ను రద్దుచేయండి. శాఖల సంఖ్యను, స్థిరాస్తి నిలువలను, రికార్డు పుస్తకాలను కుదించండి.

ఉత్పత్తి అభివృద్ధికి పీ.టి.సి కార్యక్రమాలు చేపట్టండి. ఎత్తి పనముంటే పిడికిళ్ళ సలహాలు, సూచనలు ఆచరణలో పెట్టండి.

ఎత్తి పనముంటే తలపెట్టిన యీ రిటెంచిమెంటును ఎవరైనా సేయకుండు తమ్మోగులు ఉపాధ్యాయుల సంఘాలు నడిపే కార్యక్రమాలను సర్దుబాటు అందచేయ బంటాయి.

ప్రదేశ్ మోటారుట్రాన్స్పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ 5 వ మహాసభ :

ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ వెల్లంకిసుబ్బారావు ప్రకటన

విజయవాడ, మే 16

ఆంధ్రప్రదేశ్ మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ 5 వ మహాసభలు జూన్ 10, 11 తేదీలలో విజయవాడలో జరుపుటకు చురుకుగా సన్నాహాలు జరుగుతున్నాయి. మహాసభకు రాష్ట్ర, జిల్లా ప్రతినిధులకు బసలు ఏర్పాటు చేయబడినాయి. ప్రదేశ్‌లో పదిహేను జిల్లాలలోని మోటారుకార్మికసంఘాల ప్రతినిధులు సంఘటన యే రాష్ట్రాలు చేస్తున్నటువంటి సలహాలు అందుతున్నాయి.

"మన మహాసభ ప్రభుత్వంయొక్క యీ నిరంకుశ చర్యను నిరసిస్తూ, యీ రవాణా కార్మికులు సమ్మె ప్రారంభించక ముందే న్యాయ సమ్మతమైన కోర్కెలను నెరవేర్చ వలసిందిగా కోరుతోంది.

"సమ్మె తప్పనిసరి అయిన పరిస్థితులలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం, ఆర్. టి. సి. కార్మికులకు అండదండగా నిలవి, వారి పోరాటం జయప్రదం కావడానికి సహాయ సహకారాలు అందచేస్తుందని యీ మహాసభ తెలియచేస్తోంది "

ఘెరావోకెత్త విపరీతం కాదు

శ్రీ ఎస్. సత్యనారాయణ వివరణ

హైదరాబాద్, మే 15

"పెట్టుబడిదారుల అమానుష జోక్యి పరిశ్రమలు వ్యతిరేకంగా కార్మికవర్గం సాగించే పోరాటాలలోంచి "ఘెరావో" అన్నదం విడిదీయ వీలులేని పోరాట రూపంగా బయలుదేరింది భారత కార్మికవర్గానికి ఈ పోరాటరూపం కొత్త యేమీ కాదు" అని నేడిక్కడ సనత్‌నగర్‌లోని శ్రీరామ్ రెయిన్‌బో ఇంజనీరింగ్ కార్మికుల సర్వసభ్య సమావేశంలో ఎ. పి. టి. యు సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణ రెడ్డి ప్రసంగిస్తూ అన్నారు.

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ 'అందా అర్జున్ యిటీవల 'ఘెరావో' లను అడ్డుకుంటూ ఆ తరహా మానికి కార్మికులు తలపడితే సహించబోమని చేసిన బెదిరింపులను శ్రీ సత్యనారాయణరెడ్డి తన ప్రసంగంలో తీవ్రంగా నిరసించారు.

పెట్టుబడిదారులు అధికారిక లాభాలను సరుకులకిచ్చుచూ నిర్విఘ్నంగా సాగిస్తూ కార్మికుల క్రమ ఎలితాన్ని కొల్లగొడుచుకు పోలేమ అలగాన్ని, సభుత్వ యంత్రాంగాన్ని నిష్క్రియలనిడిగా ఉపయోగించుకుంటే, ఇతీయ సంపద సృష్టి కర్తలైన కార్మిక జన న్యాయమైన హక్కులకోసం ఘెరావోలతో నయ ఏ పోరాటాన్నైనా సాగించే దుకు హక్కుకల్గి వున్నారు" అని శ్రీ రెడ్డి స్పష్టం చేశారు.

ఘెరావోలు జరపక ఏం చేయాలి ?

చరణ్‌రామ్, భరత్ రామ్‌ల యాజమాన్యాన్నగల శ్రీరామ్ రెయిన్‌బోవన్ ఇంజనీర్స్, ఉషా ఇంజనీరింగ్ ఫ్యాక్టరీల యజమానులు అనుసరిస్తున్న పెత్తరి పోరడిని ; వరిష్ట్రా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని మార్లు సదుపదేశాలనికి ప్రయత్నించినా ఈ మేనేజ్‌మెంట్లు ఎక్కిళ్ళలో అనుసరించవలసిన నిబంధనలను పాటించటానికి నిరాకరిస్తున్నాయని అన్నారు.

శ్రీ సత్యనారాయణరెడ్డి తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు :

"ఈ కంపెనీల మేనేజ్‌మెంట్లు ఇంత పరుగు ఇంజనీరింగ్ పేక్‌బోర్డు పిపాస్సులను అనుసరించలేదు మే 1వ పెలపుదినం గా ప్రకటించలేదు కాని భరత్‌రామ్, భరత్ రామ్‌ల తండ్రియైన లాలా శ్రీరామ్ జన్మ దినోత్సవాన్నిమాత్రం పాటించాలని ఎట్టు బట్టారు పనినుండి తొలగించిన యూనియన్ నాయకులను తిరిగి పనిలోకి చేర్చుకోవాలన్న లేబర్ డిపార్టుమెంటు సలహా ఈ కంపెనీల మేనేజ్‌మెంట్లు పెడచెవిని పెట్టాయి. ఇలా వుంది వారి ఎవర్తన.

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ 'అందా అర్జున్ యిటీవల 'ఘెరావో' లను అడ్డుకుంటూ ఆ తరహా మానికి కార్మికులు తలపడితే సహించబోమని బెదిరింపులను శ్రీ సత్యనారాయణరెడ్డి తన ప్రసంగంలో తీవ్రంగా నిరసించారు.

పెట్టుబడిదారులు అధికారిక లాభాలను సరుకులకిచ్చుచూడే నిర్విఘ్నంగా సాగిస్తూ కార్మికుల క్రమ ఎలితాన్ని కొల్లగొడుచుకు పోలేమ అలగాన్ని, సభుత్వ యంత్రాంగాన్ని నిష్క్రియలనిడిగా ఉపయోగించుకుంటే, ఇతీయ సంపద సృష్టి కర్తలైన కార్మిక జన న్యాయమైన హక్కులకోసం ఘెరావోలతో నయ ఏ పోరాటాన్నైనా సాగించే దుకు హక్కుకల్గి వున్నారు" అని శ్రీ రెడ్డి స్పష్టం చేశారు.

ఘెరావోలంటే అరాచకమేనట

కేంద్రమంత్రి చెన్నారెడ్డి బెగడు

కలకత్తా, మే 16

ఘెరావోలను అనుమతించడం అంటే వర్తకహక్కులను, అరాజకాన్ని కోరితెచ్చు కోవడమే అని కేంద్రమంత్రి శ్రీ పుర్రి చెన్నారెడ్డి నేడిక్కడ ఎర్రకుదారుల ఒక సభలో తెలిపారు.

ఎటి పరిస్థితుల్లోనూ ఘెరావోను కార్మికోద్యమం చేతిలో సాధనంగా అంగీకరించ వీల్లేదు. ఘెరావోకు, బలప్రయోగానికి మధ్య తేడా అతిస్వల్పం. అదిజరిగితే యిది జరుగుతుంది యజమానులు తమ పనివారి సంక్షేమంకోసం సర్వస్వమైనదంగా చేయాలి.

పారిశ్రామిక శాంతి లేకపోతే ఉత్పత్తి నుంటుపడుతుంది. ఇలాంటి అంతోరసం సమాజం సుస్థిరతకే ప్రమాదం తెచ్చిపెడ్తాయి అని మంత్రిగారు చెప్పారు.

ఉపఎన్నికల్లో ఐక్యసంఘటన

ఎజయం

పశ్చిమబెంగాల్‌లో

కలకత్తా, మే 15

మిడ్నాపూర్ జిల్లాలోని తాంబుక్, హౌరా జిల్లాలోని ఉత్తర్పారా (ఉత్తరల) నియోజకవర్గాలలో జరిగిన ఉపఎన్నికల్లో ఐక్య సంఘటన ప్రభుత్వంలో భాగస్వాములయిన బంగ్లా కాంగ్రెస్, ఫార్వర్డ్‌బ్లాక్ అభ్యర్థులు గెలుపొందారు.

ఈ నియోజక వర్గాల్లో నిన్నటి రోజున పోలింగ్ జరిగింది.

తాంబుక్ స్థానంలో జరిగిన ముక్కోణపు పోటీలో బంగ్లా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అజిత్ మహతాబ్ గెలుపొందారు.

ఉత్తర్పారా (ఉత్తరల) స్థానంలో జరిగిన ముఖాముఖి పోటీలో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి శ్రీ కె. పి. సుంకర్ కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు.

తాంబుక్ నానికి శ్రీ అజిత్ ముఖర్జీ, ఉత్తర్పారా పారవ్వర్డ్ బ్లాక్ అభ్యర్థి శ్రీ ఎ. సుజాతాబేరా రాజీనామా చేసిన కారణంగా ఈ ఎన్నికలు జరిగాయి.

ఘెరావోలంటే అరాచకమేనట

కేంద్రమంత్రి చెన్నారెడ్డి బెగడు

కలకత్తా, మే 16

ఘెరావోలను అనుమతించడం అంటే వర్తకహక్కులను, అరాజకాన్ని కోరితెచ్చు కోవడమే అని కేంద్రమంత్రి శ్రీ పుర్రి చెన్నారెడ్డి నేడిక్కడ ఎర్రకుదారుల ఒక సభలో తెలిపారు.

ఎటి పరిస్థితుల్లోనూ ఘెరావోను కార్మికోద్యమం చేతిలో సాధనంగా అంగీకరించ వీల్లేదు. ఘెరావోకు, బలప్రయోగానికి మధ్య తేడా అతిస్వల్పం. అదిజరిగితే యిది జరుగుతుంది యజమానులు తమ పనివారి సంక్షేమంకోసం సర్వస్వమైనదంగా చేయాలి.

పారిశ్రామిక శాంతి లేకపోతే ఉత్పత్తి నుంటుపడుతుంది. ఇలాంటి అంతోరసం సమాజం సుస్థిరతకే ప్రమాదం తెచ్చిపెడ్తాయి అని మంత్రిగారు చెప్పారు.

బౌద్ధ సన్యాసిని ఆత్మాహుతి

వియత్నాంలో శాంతిని కాంక్షిస్తూ

సైగాన్, మే 16

వియత్నాంలో శాంతి నెలకొనాలనే తన ప్రగాఢ ఆకాంక్షను వ్యక్తం చేసేందుకై 33 సంవత్సరాల ఒక బౌద్ధసన్యాసిని నేటి ఉదయం ఇక్కడి ఆత్మాహుతి కావించుకొన్నది.

ఫాన్‌తియె అనే ఈ బౌద్ధ సన్యాసిని నేటి ఉదయం 7 గంటలకు సైగాన్‌లోని బౌద్ధ ఆరామం ఎదుట తన దుస్తులను నిప్పుపెట్టుకొని ఆత్మహననం చేసుకొన్నది.

వియత్నాంలో శాంతిని వాంఛిస్తూ ఆమె ఆత్మహనన కార్యక్రమానికి పాల్పడినట్లు ఆమె సహచరులు తెలియజేశారు.

ఆమె మూడు లేఖలను ఆరామంలోని పెద్దలకు అందజేసి ఆత్మహననానికి ఒడిగట్టింది.ఈ మూడు లేఖలలో ఒకటి తన తల్లిదండ్రులకేర, మరొకటి దక్షిణ వియత్నామ్ బౌద్ధ సంఘ పెద్దలకేర, మరొకటి దక్షిణ, ఉత్తర వియత్నామ్ ప్రభుత్వాధినేతల పేర వ్రాసింది

ప. బెంగాల్ ప్రజామంత్రుల చొరవ

రాజాఘాట్‌లో ప్రజా ప్రదర్శన సర్దుబాటు

కలకత్తా, మే 16

నిన్న రాజాఘాట్‌వద్ద పోలీసు కాల్పులు జరిగిన సమాచారం తెలియరాగానే పశ్చిమ బెంగాల్ తన ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు సత్వరమే మంత్రి శ్రీ కె. కె. బాసు అక్కడికి పంపారు.

రైలు బస్సులపై దాడులు జరిగాయి. రైళ్ళరాక పోకలకు అవరోధం కల్పిస్తున్న ఉద్రిక్త జనసమూహానికి నచ్చజెప్పి వారిని పంపి వేశారు.

ఈ కాల్పులకు బాధ్యులైన ముగ్గురు పోలీసులను, ఒక పోలీసు అధికారినీ, సస్పెండు చేస్తూ తన ముఖ్యమంత్రి ఉత్తరువులు విడుదల చేశారు.

అసమానాన్యదంగానందరిస్తూన్నఒకస్త్రీని ఆమె వెంట వున్న మరో పురుషుణ్ణి పోలీసులు అర్థాంతరంగా గాలాటా ప్రారంభమైన పోలీసు కాల్పుల వరకు దారితీసినట్లు తెలుస్తున్నవి.

పోలీసులు రెండు దఫాలు కాల్పులు జరిపారు. ఇద్దరు వ్యక్తులు మరణించారు. 7గురు గాయపడ్డారు.

హనోయ్ కూల్చిన అమెరికా విమానం

చైనా భూభాగంలో

కూలి వుండవచ్చునట

వాషింగ్టన్, మే 16

నిన్న ఉత్తర వియత్నాంపైకి దాడికి వెళ్ళిన ఒక జెట్ పోరాట విమానం ఒకటి హనోయ్ విమాన ఎద్దంపక పిరంగులు కాల్పులకు గురైనట్లు అమెరికా రక్షణశాఖ ఈ రోజు ప్రకటించింది.

ఆ విమానం చైనా భూభాగంలోకి వెళ్ళి పడిపోయి వుండవచ్చునని అంచనా ఇస్తున్నారు. పైలట్‌కు అన్నారని ఆ ప్రకటనలో చెప్పారు.

రాజమండ్రిలో బీహారు ఝుమబాధిత సహాయ సంఘం

రాజమండ్రి, మే 16

బీహారులో సంభవించిన ఝుమానికి నిధిని వసూలు చేయుటకుగాను ఒక సమావేశం స్వామి కాముద్యానంద అధ్యక్షతను, ఛాంబర్ కార్యాలయంలో జరిగింది.

శ్రీ తులసి గంగాధర రావూరావు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు బువరవరపు పార్థసారాయణ, విట్టూరి ప్రభాకర చౌదరి, కాముమూరి నర్సింగ లింగం, ఎ. వి. నాగేశ్వరరావు ప్రభృతులు బీహారులో కరువుకు గురైన తోటి భారతీయులను ఆదుకొని రక్షించ వలసిన అవసరాన్ని గురించి మాట్లాడారు.

అనంతరం బీహారు ఝుమబాధితుల సహాయసంఘం పేరుతో వ్యవహరిస్తూ శ్రీయుతులు కాముద్యానంద స్వామి డా॥ వి. వి. నాగేశ్వరరావు, విట్టూరి ప్రభాకర చౌదరి, ఎం. ఎల్. ఏ. దేవత రామోహనరావు, గండం సీతారామాంజనేయులు, నర్సారావు చెల్లారావు శ్రీ కాకోళ్ళు సత్యానందం,రవణం శ్రీరాములు, వానిరెడ్డి ప్రభాకరరావు,కొత్తరాంబాబు, ధర్మవరపు రావు అన్నం సుబ్బారావు, కొప్పూరి నాగిరెడ్డి, తులసి గంగాధర రావూరావు, బుద్ధవరపు సూర్యనారాయణ, పామూరి శ్రీనివాసరావు, దాసరి సుబ్బారావు, కొప్పూరి నాగిరెడ్డి, ప్రభృతులతో ఒకకమిటీని ఎన్నుకొన్నారు.

దాతలు, కరువు బాధితులను బీహ్యం, బట్టలు, మందులు ఇచ్చి సాయం చేయ వలసిందిగా విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

శ్రీ రవణం శ్రీరాములు ఒక బీహ్యం బస్తాను బీహార్ కరువు బాధితుల నిధికి బాధ్యతం చేశారు.

శ్రీ అ.బువరపల్లి పార్థసారాయణ మాడు బస్తాల బీహ్యం. 6 చీరలను బీహార్ కరువు బాధితుల సహాయార్థం రాజమండ్రి సబ్ కలెక్టర్ ఇంటికి పోయి ప్రకటించి ఎచ్చారు.

చిరంజీవి బులిసి సూర్యప్రకాశ్ తన 7వ పుట్టినరోజు సందర్భంలో రెండు పాల డబ్బాలు బీహార్ కరువు బాధిత బాలల కందచేయాలని స్థానిక సమాచారం కార్యాలయంలో ఇచ్చారు. (పటు.)

గుంటూరు కాంగ్రెసువాది చీకటిబజారు వ్యాపారం

మిల్లునుండి బియ్యం బస్తాలు బ్లాక్ మార్కెట్టుకు చేరవేస్తుండగా పట్టివేత

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, మే 16

గుంటూరులో ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, మాజీ శాసన సభ్యుడైన శ్రీ తెల్లాకుల జాలయ్య బియ్యం మిల్లునుండి బియ్యం బస్తాలు చీకటి బజారుకు చేరవేస్తుండగా డి. యస్ ఓ పట్టుకొని కేసు పెట్టారు

గుంటూరులో ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ తెల్లాకుల జాలయ్య భువనేశ్వరి రైసుమిల్లునుంచి బియ్యం బస్తాలు చీకటి బజారుకు చేరవేస్తుండగా అదే సమయానికి అటువైపుగా వెళ్తున్న జిల్లా సప్లయ్ ఆఫీసరు చూడడం సంభవించింది. అనుమానంతో జిల్లా సప్లయ్ ఆఫీసరు మిల్లులోనికి వెళ్ళి స్టాకును చూసి చీకటి బజారు వర్తకం జేరిపోయినది ఎలాగు బయిగల మిల్లుయజమానులు. అధికార అనధికారుల వద్దనుంచి వత్తిడి తెచ్చినందున గత్యంతరంలేక జిల్లా సప్లయ్ ఆఫీసరు తన ప్రయత్నం విరమించుకొని, కేవలం రెండు బస్తాలు దొరికినట్లు కేసు పెట్టినట్లు అనుకుంటున్నారు. ఫ్యాక్టరీలో ఎనాటు వందల్లాల బియ్యం వున్నట్లు మిల్లు పరిసరాల ప్రజలు భావిస్తున్నారు.

గతంలో ఒకసారి ఈ మిలు యజమాని తప్పుకు తూకపురాళ్ళు పుచ్చుకొన్నట్లు నమ్మందుకు.మెట్రికి అండ్ వెయిట్స్ డిపార్టుమెంటు వుద్యోగులు ఎటుకొని కేసు పెట్టగా జరిమానా పడినదనిన విషయం పాఠకులకు విదితమే.

పాట్నా సదస్సు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ హరే కృష్ణమహతాబ్ మాట్లాడుతూ, పెట్టుబడిదారీ దేశాలలోకన్న ఎక్కువగా కాంగ్రెస్ పెట్టుబడిదారీ విధానాన్ని నేనున్నదని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ తప్పులు దిద్దుకొనే శక్తిని కోల్పోయిందని ఆయన అన్నారు.

శ్రీ మహతా

ఆంధ్రదేశానికి ధాన్యాగారమైన తూర్పుగోదావరిలో సైతం ఆహార కొరత :

ఆందోళనోద్యమానికి సన్నద్ధం కావాలని జిల్లా వ్యవసాయకార్మిక సంఘమహాసభ నిర్ణయం

జగ్గన్నపేట, మే 15

ఆంధ్రదేశానికి ధాన్యాగారమైన తూర్పు గోదావరి జిల్లాలో సైతం ఆహార సమస్య విషమించి, ధరలు చుక్కలంటేలా పెరిగిపోతున్నాయి ప్రభుత్వం ధరలను అదుపులో పెట్టి, సక్రమంగా ప్రజలకు ఆహార ధాన్యాలను అందించలేక పోతే తీవ్రమైన ఆందోళనోద్యమాన్ని ప్రారంభించాలని ఇటీవల జరిగిన జిల్లా వ్యవసాయ కార్మిక మహాసభ తీర్మానించింది.

తూర్పు గోదావరిజిల్లా వ్యవసాయ కార్మికసంఘ ఆరవ మహాసభ మేనెల 5 6 తేదీలలో రాజోలుతాలూకా జగ్గన్నపేటలో జరిగింది. జిల్లా నలుమూలలనుండి 180 మంది ప్రతినిధులు సభకు హాజరైనారు.

సభలో ఈ దిగువ తీర్మానాలు ఆమోదించబడినవి.

ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘ నాయకురాలు శ్రీమతి సీరపాదనేని విమలాదేవి, కాంతి ఉద్యమ నాయకులు పువ్వలపల్లి రామచంద్రారెడ్డి, సోవియట్ ఆంధ్రిక యాత్రికుడు కొపర్‌వీల్ మృతికి ఈ సభవారు గాఢ సంతాపం తెలిపారు.

"తూర్పుగోదావరిజిల్లా మిగతా జిల్లా అయినను ఆహార సమస్య రోజు రోజుకు విషమించుకొయింది. గత సంవత్సరం వర్షాలు లేనందున మెట్టప్రాంతాలకు వంటకు దెబ్బతిని కొన్ని ప్రాంతాలలో కరువు పరిస్థితి ఏర్పడినది. తూర్పుగోదావరి జిల్లాలో 200 గ్రామాలు కరువు ప్రాంతంగా కాసనసభలో రెవెన్యూమంత్రియే ప్రకటించారంటే పరిస్థితి తీవ్రతను అర్థంచేసుకోవచ్చును.

పొగాకు వంటి పండే తెలా తాలూకాలలో కూడా ధరలు విపరీతంగా పెరిగాయి. కుంచం 4/- రూపాయలు అక్కుళ్ళ బియ్యం అమ్ముతున్నారు. రెండవపంట చేతికొచ్చిన తరుణంలోనూ, యింకానాళ్లు పూర్తిగాకుండా యున్న ప్రస్తుత పరిస్థితులలోనే ధరలు తగ్గుముఖంపోయా యుంటే రానున్నరోజు కాలంలో ఎంతటి తీవ్ర పరిస్థితులు ఏర్పడు నో ఊహించుటకే భయంగా యుంది.

హద్దూ అదుపులేకుండా బియ్యం, యితర జీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోతూ యుంటే ప్రభుత్వం కిమ్మనకుండా యుంది. డ్రాకు మార్కెట్టులో జరుగుచున్న బియ్యం వ్యాపారాన్ని అరికట్టి, కంట్రోలు రేటుకు బియ్యం అమ్మించుటలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.

ప్రక్కనున్న మదరాసు రాష్ట్రం మిగులు ప్రాంతంగానున్నప్పటికీ ప్రభుత్వం ధాన్యం నేకరించి, ధరలను తగ్గించి మే 15 వ తేదీ నుండి కుంచం రు. 2.65 లు అమ్ముటకు నిర్ణయించింది. ఈ నిర్ణయం మూలకంగా పేద ప్రజలకు తక్కువ ధరలకు బియ్యం లభించే అవకాశం ఏర్పడింది.

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ప్రభుత్వం బియ్యం ధరలు తగ్గించుటకు ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. సరికదా ఈ మధ్యనే ధాన్యం ధరలు పెంచుతూ ప్రకటన చేసింది, జిల్లా వ్యాపితంగా బియ్యం బ్లాక్ మార్కెట్టు బాహాటంగానాశిపోయాయింది. ఈ విషయం జిల్లా అధికారులందరకు తెలిసినప్పటికీ ఎటువంటి చర్యలు గైకొనుటలేదు.

ప్రస్తుత పరిస్థితి యిదేవిధంగా సాగితే వచ్చే పక్షకాలం నాటికి ఆహార సమస్య తీవ్ర రూపం దరించి వ్యవసాయ కార్మికులు ఇతర పేద ప్రజానీకం యొక్క బ్రతుకు దుర్భరమై ఎన్నో బాధలకు గురికావాల్సివస్తుంది.

అందువల్ల ప్రభుత్వం వెంటనే కదలి గ్రామా గ్రామాన చౌకధరపోట్ల స్థానంలో కంట్రోలు రేటుకు బియ్యం సరఫరా చేయాలి. యితర జీవితావసర వస్తువుల ధరలు తగ్గించాలి.

ప్రభుత్వమే ధాన్యం లోను వ్యాపారాన్ని నిర్వహించాలి. ఈ కనీసవర్యలు ప్రభుత్వం తీసుకొనకపోతే, విపరీత వ్యవసాయ కార్మికులు, యితర పేద ప్రజలు ధరల తగ్గింపు కొరకు ప్రత్యక్ష చర్యలు గైకొనుట తప్ప మరోమార్గం లేదని, యిలాంటి పరిస్థితులు ఏర్పడకుండా వెంటనే చూడుకోవాలని ఈ మహాసభ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది.

ఈ సమస్యపై జిల్లాలోని ప్రజాతంత్ర పక్షాలు అన్నీ రాజకీయ విభేదాలు పాటించక తీవ్రమైన ఆందోళనను చూపుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం, జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలు అందరు ఈ విషయమై పేద ప్రజలకు వివరిగా ప్రచారం చేసి తానున్నగట్టు పరిస్థితులను ఎదుర్కొనుటకు వ్యవసాయ కార్మికులను, యితర పేద ప్రజలను సమాయత్తం చేయాలని ఈ మహాసభ తీర్మానించుతోంది."

"నిత్యము పెరుగుచున్న జీవితావసర వస్తువుల ధరల కనుగుణ్యంగా, వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెరగకపోవుటవల్ల కూలీ జీవన పరిస్థితులు దుర్భరమైనా యున్నవి.

20 సంవత్సరాల కాంగ్రెసు పాలన మూర్ఖులకు, నిల్వ వ్యాపారస్థులకు లాభాలు కలిగిస్తే విధానం అవలంబించుటవల్ల ఈ పరిస్థితులు ఏర్పడుటకు కారణమైనవి.

వ్యవసాయ కార్మికులను ప్రధాన జీవనాధారం రెక్కల కష్టంద్వారా సంపాదించుకునే అదాయమే మిగుల్చుటకు, అందువల్ల వ్యవసాయ కార్మికులు కూలీల్లు కొరకు పోరాడిచేపోరాటము ప్రధానమైన కార్యక్రమం.

కనీస వరిచేసి తుత్తిల్లో ప్రధానమైన కాగన్నాటమైన కూలీలు తిరిగిన చేసి ఉత్పత్తి పెంచడానికి అయినా యిస్తున్న వేతనాలు ఏ మాత్రం చాలవు. ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలు ప్రస్తుతం అమలులోయున్న రేట్లకంటే తక్కువగా యున్నవి.

అందువల్ల మనకిల్లాలో పనిచేస్తున్న కోజులలో దెల్లా ప్రాంతంలో 9 శేర్ల ధాన్యం. మెట్టప్రాంతంలో 4 శేర్ల గట్టి గింజలు, లేదా వీటికి సమానమైన డబ్బునివహరిగా ఉంటారి. ఈరోజుల సాధించుకొనుటకు సంఘ చైతన్యం ద్వారా పూనుకోవాలి. కార్యకర్తలు రానున్న ఉద్యమాల తరుణంలో ఈ సమస్యపై కరపత్రాలు, సభలు-సమావేశాల ద్వారా ఆందోళన చేయుటమేగాక అవసరమైతే సమ్మె పోరాటాలుకూడా సంసిద్ధం కావాలి.

ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాల చట్టం సవరించాలి. దీనిని అమలుపరుచుటకు ప్రభుత్వ యంత్రాంగాన్ని జిలాకోక ఉద్యోగినిగాక, తాలూకాకొక ఉద్యోగిని నియమించాలి.

ఫీల్డు లేబర్ సహకార సంస్థల దుస్థితి

సెంట్రల్ డెల్టాలో ఫీల్డు లేబరు కో-ఆపరేటివ్ సొసైటీల మాదిరి ప్లాను దరిదాపు రెండు సంవత్సరముల నుండి అమలుజరుగుచున్నప్పటికి. అది అనేకమైన అవకతవకలతోను. కాంగ్రెసువారి ముఠాతగవుల వల్లను, ఫీల్డు లేబరు కో-ఆపరేటివ్ సొసైటీలను నిర్మాణమైయున్న వ్యవసాయ కార్మికులకు నిరుపయోగమైనదిగా తయారయినది. మాస్టరు ప్లాను ద్వారా అభివృద్ధికొరకు సొసైటీలనునిమిత్తంగా మంజూరుచేయకపోవుటవల్ల సొసైటీలు ఆర్థిక ఇబ్బందులకు గురై, వ్యవసాయం పెట్టుబడి లేక వ్యవసాయ తరుణంలో నానా అగచాట్లు పడవలసి వస్తూంది.

చాలకాలం నుండి ఫీలు లేబరు కో-ఆపరేటివ్ సొసైటీలను కోనసీమ సెంట్రల్ బ్యాంకుకు అనుబంధించి వాటికి అధిక సౌకర్యం కలిగించుటకు భూస్వామ్య వర్గం తిరస్కరించుతోంది. ప్రభుత్వం ఈ అక్రమాన్ని అరికట్టి ఫీల్డు లేబరు కో-ఆపరేటివ్ సొసైటీలను సెంట్రల్ బ్యాంకుకు అనుబంధించి సవరణి సౌకర్యం కలిగించుటకు వెంటనే ప్రభుత్వం పూనుకోవాలి.

సొసైటీలకు పరిపతిగా కేటాయించిన సాయమును వంటల అనంతరంగాక, వ్యవసాయ తరుణంలోనే కాంక్షను చేయాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరుకున్నది.

సెంట్రల్ డెల్టాలో 210 ఫీల్డు లేబరు కో-ఆపరేటివ్ సొసైటీలు యుండగా 135 సొసైటీలనే స్కీములో యిమిడ్చి తతిమ్మా సొసైటీలను మినహాయించుట సక్రమమేనని 80 సొసైటీలను ఈ స్కీములోచేర్చి వాటికి తగిన ఆర్థిక సహకారం కలిగించవలసిందిగా కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు వారినికోరుతూ ఈ సమావేశం తీర్మానించుకొంది.

మాస్టరు ప్లాను ప్రకారం ఫీల్డు లేబరు కో-ఆపరేటివ్ సొసైటీలక్రింద సుమారు 13000 యకరాల లంక భూములను సొసైటీలకు యిప్పుటకు మార్కెట్టురేటు కట్టి, 10 సంవత్సరాలు కౌలుకిచ్చుటకు ఏర్పాటుచేసిన విధానం సరిగానది, నామమాత్రమైన కౌలు రేటుకు ఈ లంక భూములను ఫీల్డు లేబరు కో-ఆపరేటివ్ సొసైటీలకు మంజూరు చేయాలని ప్రభుత్వం వారిని కోరుచూ ఈ మహాసభ తీర్మానించుకొంది.

కొత్తపేట తాలూకా గోపాలపురం, ముమ్మిడివరంప్లాను గ్రామములు 1942 వసంవత్సరము నుండి సుమారు 32 యకరములు పల్లముమెట్ట కలిసిన భూమిని 120 కుటుంబములు వారు గవర్నమెంటు వారి పోరంపోకు భూములు సాగు చేసుకుంటూ యున్నారు. ఇందులో 5 యకరములు మెట్ట భూమిని అక్రమముగా ముంచివేసి కరణం గారికి పట్టాలు యిచ్చి సాగుదార్లపై అనేక రకముల కేసులుపెట్టి నానా బాధలు పెడుచున్నారు. కరణంగారికి యిచ్చిన పట్టా రద్దుచేసి సాగుదార్లపై పెట్టిన కేసులను ఎత్తివేసి సాగుదార్లకే ఈ భూమికి పట్టాలు యివ్వాలని ఈ సభ తీర్మానించుతోంది.

పూర్తిగా విషమైన ఆహారస్థితి పాలైన మధ్యపాన నిషేధాన్ని వెంటనే రద్దు చేయాలని, పొదుపు పేరుతో తాత్కాలికోద్యోగులను ఉద్యోగాలనుండి తొలగించుటకూ వారి పొట్ట కొట్టే కంటే మద్యపాన నిషేధం రద్దు చేయుట ద్వారా ఆదాయం తెచ్చి వారి ఉద్యోగాలను నిలుపుటకు, యితర అభివృద్ధి కార్యక్రమాలను వినియోగించవచ్చును. అందువల్ల మద్యపాన నిషేధాన్ని రద్దు చేయవలసినదిగా ఈసభ తీర్మానించుకొంది.

వ్యవసాయ కార్మికులు ఇండ్ల స్థలాల కొరకు పెట్టిన దరఖాస్తు లన్నిటిని కాలయాపన లేకుండా స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వ స్థలాలలోయున్న వారందరకు రక్షణ కలుగజేసి వీరైన అన్నిటికి పట్టాలు యిస్తేంచాలని ఈ సభ తీర్మానించుతోంది.

ఫుట్ బాల్ పోటీల ఆట సమయం పెంపుదల

70 నుంచి 90 నిం॥ లకు పెంచుతూ ఎ. ఐ. ఎఫ్. ఎఫ్. ఏకగ్రీవ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 16

గుర్తింపబడిన అన్ని ఫుట్‌బాల్ పోటీల్లో ఆట సమయం 70 నిముషాలనుంచి 90 నిముషాలకు పెంచుతూ అఖిల భారత ఫుట్‌బాల్ ఫెడరేషన్ నిన్న జరిగిన ఒక సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం చేసింది.

అంతర్జాతీయ నియంత్రణలతో ఫుట్‌బాల్ పోటీల సమయం సమానంగా చేయాలని ఎ. ఐ. సి. ఎస్ ఒక సమావేశంలో అభిప్రాయపడింది. ఇదే విషయాన్ని పిఫాకు సిఫారసు చేసింది మరా.

సాకర్ సంవత్సరాన్ని మార్చి 1 నుంచి డిసెంబరు 31.వ తేదీలకు బదులుగా ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు మార్చాలని ఫుట్‌బాల్ సమాఖ్య మరొక నిర్ణయం చేసింది.

ఈ సంవత్సరం డిసెంబర్ నుంచి మంచి పద్ధతిలో జాతీయ ఫుట్‌బాల్ పోటీలను నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

ఈ క్రింది విధంగా మండలాలు ఏర్పాటు చేయబడ్డాయి.

ఉత్తర మండలం: జమ్మూ కాశ్మీర్, పంజాబు, ఢిల్లీ, యు. పి.

తూర్పు: అస్సాం, బీహారు ఒరిస్సా, పశ్చిమ: మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్, గోవా, మధ్య ప్రదేశ్.

దక్షిణ: కేరళ, మైసూర్, ఆంధ్రప్రదేశ్, మద్రాసు.

ప్రతి మండలం నుంచి రెండు ఉత్తమ జట్టులను అంతర్ మండల సైనర్స్ పోటీలో ప్రవేశార్హత లభిస్తుంది.

విదేశ యాత్రలు

ఈసంవత్సరంఆగస్టులో కౌలాలంపూర్‌లో జరగనున్న మెర్డాకా సాకర్ టోర్నమెంట్‌లోను, నవంబర్ నెలలో రంగూన్‌లో జరిగే పశ్చిమ మండల నేషనల్ కప్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలోను, భారత ఫుట్‌బాల్ జట్టు పాల్గొంటాయని సమాఖ్య తెలియజేసింది.

ఈ సమావేశానికి, ఒక్క ఒరిస్సా తప్ప, తతిమ్మా రాష్ట్ర సంస్థలన్నీ పాల్గొన్నవి.

క్రీడాకారుల పర్యటనల విషయంలోసమావేశం చాలా ఉద్రేకపూరిత వాతావరణంతో జరిగింది. అదు నెలపాటు విరామకంగానున్న క్రీడాకారులు ఇతర రాష్ట్రాలకు వెళ్ళి పుంజవచ్చునని నిబంధన మార్పు చేయబడింది.

సంవత్సర చందా రు. 200 లు నుంచి రు. 300 లకు పెంచాలనిర్ణయం జరిగింది. శ్రీ ఎం. దత్తాచామ్ అధ్యక్షులుగా, శ్రీ కె. కమూదీన్ కన్వీనరుగా ఎన్నికైనారు.

రెండవ సెమీఫైనల్స్‌లో ఎర్రెండ్ జట్టు విజయం

తిరువనంతపురం, మే 16

కేరళ బ్రాంచి ఫుట్‌బాల్ పోటీలో నిన్న జరిగిన ఆటలో కుంబారాయిందెన్ ఎర్రెండ్ క్రికెటర్స్ క్లబ్, రెండవ సెమీఫైనల్స్ "పట్టిలో" మ్యాచ్‌లో రెండుగోల్ సేకరించి జట్టును 7.1 స్కోరు తేడాతో ఓడించి ఫైనల్కు సాధించింది. కొంచెం సేపు వర్షంలో కూడా ఆట ఆడారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలపట్ల ప్రజల అప్రమత్తత

అత్యంతవసరమని శ్రీ కృపలానీ

పాట్నా, మే 15

పలు రాష్ట్రాలలో ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలకు హృదయ పూర్వక సహకారాన్ని అందజేయటంతోపాటు కాంగ్రెసేతర ప్రభుత్వాల చర్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తులై వుండాలని ప్రజానీకానికి ఆచార్య కృపలానీ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

మాజీ కాంగ్రెస్ వాదుల గౌరవార్థం జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీ కృపలానీపై హెచ్చరిక చేశారు.

సభకు బీహార్ ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హా అధ్యక్షతవహించారు.

'ముఖ్యమంత్రి శ్రీ మహామాయ ప్రసాద్ సిన్హాపై మీరు ఒక కన్ను వేసివుండండి, లేకపోతే ఆయన గజదొంగగా మారే ప్రమాదం ఉంటుంది. అని శ్రీ కృపలానీ వక్తలకి వివరాలు.

కాంగ్రెసు ప్రభుత్వాలు అధికారంలో కొనసాగాలని మీరు వాంఛిస్తే, ఆ ప్రభుత్వాల దర్శనపై నిరంతరం అప్రమత్తతతో వ్యవహరించండి అని ఆయన అన్నారు.

బీహార్‌లో గత 20 సంవత్సరాలు అధికారంలోవున్న కాంగ్రెస్ ప్రభుత్వం విపరీతంగా వ్యవహరించి వున్నట్లయితే ఇప్పుడు ఈ భయానక కరువు పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడి వుండేదికాదని అన్నారు.

దేశంలో జనాభా పెరుగుదలవల్ల దేశానికి క్లిష్టపరిస్థితులు వచ్చియుంటున్న కాంగ్రెస్ వాదుల వాదనను ఆయన త్రోసిపుచ్చారు. భారతదేశంలో జనాభా పెరిగినందువల్ల క్లిష్టపరిస్థితులు ఏర్పడలేదని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వాలు పని చూపించ లేనందువల్ల, అధికోత్పత్తి సాధించలేక పోయినందున, తన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. జపాన్‌వంటి చిన్నదేశం కూడా భారతదేశం కన్నా అధికోత్పత్తి సాధిస్తున్నదని అన్నారు.

కర్నూలులోనిద్రిస్తున్నవారిపై లారీపోయిన దుర్ఘటన

కర్నూలు, మే 16

పుట్‌పాత్‌మీద నిద్రిస్తున్న ముగ్గురు స్త్రీల మీదుగా నేటి తెల్లవారుఝామున ఒక లారీ వెళ్ళగా, గర్భిణీతో వున్న ఒక స్త్రీ అక్కడి కక్కడే దుర్మరణంపాలయింది. తతిమ్మా ఇద్దరు స్త్రీలకు తీవ్రమైన గాయాలు తగిలాయి. వీరిద్దరిని ఆసుపత్రిలో చేర్చారు. దర్యాప్తు జరుగుతోంది.

క్రికెటర్‌గా వెంకట రాఘవన్

మద్రాసు, మే 16

ఈ సంవత్సరపు క్రికెటర్‌గా ఎస్. వెంకటరాఘవన్ ఎన్నికైనాడు. ఇతనికి మద్రాసు క్రికెట్ అసోసియేషన్ గవర్నర్ మెడికప్ బహూకరించింది.

ఈ సంవత్సరపు స్కూల్ క్రికెటర్‌గా ఎన్నికైన మద్రాసు సెయింట్ బోడీ హైస్కూలు విద్యార్థి వి. పెన్నాంబెర్కు సుబ్రహ్మణ్యం ట్రోఫీ దక్కింది.

రెండవ రోజు క్రికెట్ పోటీలు రద్దు

లండన్, మే 16

ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ జట్టుకు భారత జట్టుకు జరుగవలసిన రెండవ రోజు ఆట వర్షం మూలంగా రద్దు అయిపోయింది. ఆట రద్దు అవడంవల్ల ఆరోజు అంతా బ్యాట్ చేతో పట్టుకోవలసిన అవసరం లేక పోయింది.

వర్షం కురుస్తూ వుండడం వల్ల నిన్నటి పరిస్థితి అలాగే వుంది.

ఉభయజట్ల కెప్టెన్‌లు పటౌడీ నవాబ్ గైల్స్‌రెడ్లి నిన్న అటస్థలానికి వచ్చి చూసి ఆట కొనసాగించడం సాధ్యంకాదని తెలియచేస్తూ, వాతావరణం రేపుకూడా ఇలాగే వుంటే రేపు ఆట ఆడుచుమానం.

హాకీ పోటీలో తేఫలిక్ క్లబ్ గెలుపు

విశాఖపట్టణం, మే 16

ఇక్కడి పోలీసుగ్రౌండ్స్‌లో నిన్నజరిగిన జిల్లా హాకీ అసోసియేషన్ పోటీలలో తేఫలిక్ క్లబ్, XI ఆరడ్డుసిబ్బందిపై 5.0 స్కోరు తేడాతో ఘన విజయం సాధించింది.

ఫుట్ బాల్ పోటీలో రష్యా గెలుపు

ఇస్తాంబుల్, మే 16

ఇక్కడ నిన్న జరిగిన అంతర్జాతీయ యువజన ఫుట్‌బాల్ పోటీలో రోమేనియా యువజట్టు ఇంగ్లాండు జట్టుపై 1.0 స్కోరు తేడాతో ఘనవిజయం సాధించింది.

పశ్చిమ బెర్లిన్ టెన్నిస్ పోటీలలో సంతానా ఓటమి

బెర్లిన్, మే 16

పశ్చిమబెర్లిన్ సెంటికల్ టెన్నిస్ టోర్నమెంటు పురుషుల సింగిల్స్ ప్రెటిక్ పోటీలో ఆస్ట్రేలియాకు చెందిన రామనాథన్, స్పెయిన్ అటగాడు మాన్యుయల్ సంతానను ఓడించడంతో, సంతానాఆటపడినది సెమీఫైనల్‌లో గృహోద్యోగిత్రాయిన.

నిండుగా రామనాథన్‌ల మధ్య జరుగుతున్న ఈ పోటీలో రామనాథన్ తొలి సెట్టు ఆడి పోయాడు. అప్పటికి ఎదుర్కొన్న 6.4, 7.9, 6.4, 3.2 స్కోరు తేడాతో అధిక్యతలో ఉన్నాడు.

మీరాపు మండవార ఫ్యాక్టరీలు సంక్షేమాన్ని ఎదుర్కొంటున్నట్లు పాట్నా వార్త.

భూస్వాములఆక్రమణలో, ప్రభుత్వ స్వాధీనంలోవున్న బంజర్లపై వ్యవసాయ కార్మికులకు పట్టాలు

భూస్వాముల జబర్దస్తీని, లంచగొండి యంత్రాంగపు పీడనను నిర్మూలించాలని అనంతపురంజిల్లా మహాసభ విజ్ఞప్తి

తరిమెల, మే 16

భూస్వాముల అక్రమణ క్రిందను, ప్రభుత్వ స్వాధీనంలోనుగల బంజర్లపై వ్యవసాయ కార్మికులకు వెంటనే పట్టాలిప్పించాలని అనంతపురం జిల్లా వ్యవసాయ కార్మిక మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కొన్నిచోట్ల తమ దురనుభవం క్రింద గల భూములలో భూస్వాములు ఎవరినీ, అనుమతి గల వారినికూడ, అడుగుపెట్ట నివ్వడంలేదనీ, మరొకప్రక్క నిరంకుశ లంచగొండి యంత్రాంగం, పాలాలున్న వారికిగూడ ఆయాభూములెక్కడెక్కడ వున్నదీ తెలుపడం లేదని, ప్రభుత్వం ఈ పీడకుల పీడనను నిర్మూలించాలని మహాసభ అర్థించింది.

అనంతపురంజిల్లా వ్యవసాయ కార్మిక, మహాసభ తరిమెల గ్రామములో మే 7 వ తేదీన జరుపు ప్రదంగా జరిగింది.

గ్రామము బయట దక్కుగా అలంకరించబడిన వందిరిలో మహాసభ జరుపబడినది గ్రామంలా ఎర్రజెండాలతోను వ్యవసాయ కార్మికుల కోర్కెలతో వ్రాయబడిన బ్యానర్లతోను అలంకరించారు. మహాసభకు కావలసిన విస్తీర్ణము కూడగాయులు ప్రజలనుండి వసూలు చేశారు.

శ్రీ వి. ఎర్రస్వామి, శ్రీ హరిజన ఓబన్నలార్లను అధ్యక్షవర్గంగా ఎన్నుకొన్నారు. తొలుత శ్రీమతి విమలాదేవి, డా. రామచంద్రారెడ్డిగార్లను జోహారు అర్పిస్తూ తీర్మానించారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి నీలం శ్రీ రాజశేఖరరెడ్డి ఎర్రజెండాను ఎగురవేశారు. వ్యవసాయ కార్మిక సంఘ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.

జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 76 గ్రామాలనుండి 343 మంది ప్రతినిధులు వచ్చారు.

జిల్లా వ్యవసాయ కార్మికసంఘకార్యదర్శి శ్రీ వి ఎర్రస్వామిగారు గత 5 సంవత్సరములుగా జిల్లా వ్యవసాయ కార్మికసంఘం జరిపిన కృషిని పోరాటాలను వివరిస్తూ వ్యవసాయ కార్మిక సమస్యలు పరిష్కారము కావాలంటే సుసంఘటితంగా సంఘాన్ని నిర్మించాలని ఉద్బోధించారు.

జిల్లాలో వివిధ ప్రాంతాలలోవున్న వ్యవసాయ కార్మికుల యిబ్బందులను ఆయా ప్రాంతాలవారు వివరించారు.

కానన్నట్టులు, వరంగల్‌జిల్లా వ్యవసాయ కార్మిక నాయకులు, శ్రీ అబ్రహాం మాట్లాడుతూ ఒక మంచి వాతావరణంలో ఈ జిల్లా మహాసభ జరుపుకున్నామనీ మరొక ప్రక్క దురదృష్ట కరమైన పరిస్థితిలో గూడా ఈ మహాసభ జరుపుకొనుచున్నామనీ అన్నారు. ఐదు సంవత్సరముల క్రితము జిల్లాలోని వ్యవసాయ కార్మికులంతా ఐక్యంగా నిలబడి మహాసభ జరుపుకొన్నారనీ, ఈ నాడు మన మిత్రులు కొందరు దీలిపోయారనీ మిగిలిన వారితో ఈ మహాసభను జరుపుకొనుచున్నామనీ వివరించారు. వ్యవసాయ కార్మికుల సమస్యలు బోలెడన్ని వున్నవనీ, ఈ సమస్యలను పరిష్కరించే ప్రభుత్వము మన కవసరమనీ, నేడు అంతో ఇంతో ఈ సమస్యలను పరిష్కరించే ప్రభుత్వాలు ఎనిమిది రాష్ట్రాలలో ఏర్పడ్డాయనీ ఇది శుభ సూచకమని తెలిపారు

పోలీసులు కూడా తమ సంఘాలను నిర్మించుకొని తమ హక్కులకోసం పోరాడుతున్నారనీ అట్టడుగున వున్న వ్యవసాయ కార్మికులు బలిష్టమైన వ్యవసాయ కార్మిక సంఘాలను నిర్మించుకొని తమ హక్కుల కోసం పోరాడాలని ఉద్బోధించారు.

ఆ రాత్రి పెద్ద ఊరేగింపు బహిరంగసభ జరుపబడినది. సభకు శ్రీ వి. ఎర్రస్వామి అధ్యక్షత వహించారు. సభలో శ్రీ నీలం రాజశేఖరరెడ్డి, శ్రీ బి. నరసింహన్, శ్రీ అబ్రహాం, శ్రీ పి. వెంగయనాయుడుగార్లు ఉపన్యసించారు

ఈ క్రింది వారితో జిల్లావ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గం ఏర్పడింది.

అధ్యక్షులు శ్రీ వి. ఎర్రస్వామి, ఉపాధ్యక్షులు శ్రీ వి. కె. అనిరాయుడుగారు, శ్రీ బి. టి. బక్కిరప్ప. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంగయనాయుడు. సహాయ కార్యదర్శులు శ్రీ ఆర్. హనుమంతప్ప, శ్రీ కె. వీరాంజనేయులు.

సభ్యులు శ్రీయుతులు హోలూరు నెట్టెప్ప, హోలూరు ఓబయ్య, పాట్నాపు పెంకట స్వామి, హరిజన నారప్ప, చుక్కలూరు ఓబళేశు, బుక్కపట్నం నారాయణప్ప హరిజన కుమ్మరప్ప. టి. కృష్ణప్ప, యం. దండ్రకాంత నాయుడు, బి. నరసింహన్, వాల్మీ నాయక్ బాహుల ఓబళేశు, బి. రామకృష్ణారెడ్డి.

క్రింది తీర్మానాలను ఆమోదించారు.

బంజరు భూములు

"జిల్లాలో లక్ష ఎకరాల బంజరు భూమి భూస్వాముల చేతిలోను, ప్రభుత్వము స్వాధీనములోను ఉంటినవి. ఈ భూములు వ్యవసాయ కార్మికులకు పంచాలని వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆందోళన చేశారు. ఫలితంగా భూములను పేదలకు పంచాలని ప్రభుత్వం చట్టము చేసింది.

ఈ చట్టము అమలు జరపడాన్ని నిరసించి భూస్వాముల చేతులలో వెళ్ళారు. దీనివల్ల ఏకరీతంగా లంచగొండి తనం పెరిగింది. లంచమిచ్చిన వారికే భూములు దక్కే పరిస్థితి ఏర్పడింది. కొన్ని ప్రాంతాలలో పోరాటాలద్వారా దక్కించుకొనవలసి వచ్చింది.

భూములుండి, పాలాలు సంపాదించినవారు అనేక మందికి ఆ భూములు ఎక్కడవున్నదీ తెలియదు. మరికొన్ని ప్రాంతాల్లో భూస్వాములు ఆ భూములలోనికి రానివ్వడంలేదు.

శివాయిజమా భూములు పట్టాదార్లకు అప్పగించుటలో జాప్యం పెట్టించుకోడానికి సబ్సిడీలు యివ్వడం లేదు. సమితులు ఎస్.ఎం.సి. లు గాని అప్పులు యివ్వడంలేదు. కాసీ పట్టాలను సవరించి, వీటికి కూడ అప్పులు యిచ్చే పద్ధతిని అనుసరించాలి.

గాన ప్రభుత్వము వెంటనే మిగిలిపోయిన శివాయిజమా భూములను వెంటనే పంచాలని, డి పారములు సంపాదించిన వారికి భూములను వెంటనే వారికి స్వాధీనపరచడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రాజెక్టు క్రింద వున్న శివాయిజమా భూములు కూడా పంచాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

ఫారెస్టు బంజర్లు

"అనంతపురం జిల్లాలో అనేక ప్రాంతాల్లో ఫారెస్టు బంజర్లు వృధాగా వున్నాయి. ఈ బంజర్లలో చెట్టుపెంపడంగాని, సాగుచు యివ్వడంగాని జరుగడం లేదు. ప్రభుత్వము అధికపంట పండించాలని చెబుతుంది. కాని దానికి తగిన వసతులు కల్పించడం లేదు. ఈలాంటి భూములను పేదలకు పంచితే అధికపంటపండించడానికివీలున్నది. కొన్ని ప్రాంతాల్లో యిప్పటికే అలాంటి ఫారెస్టు భూములను పేదలు సాగుచేస్తున్నారు. వారిపై పెనాల్టీలను విధించబడుతున్నాయి. గాన ప్రభుత్వము అధికోత్పత్తి దృష్ట్యా ఫారెస్టు బంజర్లను వెంటనే పేదలకు పట్టాలివ్వాలనియు, హరీ సాగుదార్లపై విధించిన పెనాల్టులను, కేసులను రద్దు చేయాలని ఈ సభ వారు ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానిస్తున్నారు"

చౌకడిపోలు

"జిల్లాలో ధాన్యం ధరలు రోజురోజుకు పెరిగి పోతున్నవి. ఈ విపరీత ధరలకు కూడా ధాన్యము దొరకడము కష్టమవుతూంది. జిల్లా మొదటే కొరత జిల్లా. పైగా ఆ ప్రాంతాలలో ధాన్యము పండుకూడా దెబ్బతినింది. కూలీ పనులు దొరకడమూకూడా కష్టమైంది. పెరుగుతున్న ధరలకు ధాన్యం కొనడము కష్టమైంది.

కనుక ప్రభుత్వము తక్షణం గ్రామాలలో చౌకడిపోలు యేర్పాటు చేయాలని అందుకో ఒక రూపాయికి 1½ శేరు బియ్యం లేక 2 శేర్ల జొన్నలు అమ్మటట్లు చూడవలసినదిగా ప్రభుత్వాన్ని ఈ మహాసభ కోరుకొంది.

ఈ కోరిక నెరవేర్చుకొనడానికి పెద్ద యెత్తున ఆందోళన సాగింప వలసినదిగా ఈ మహాసభ ప్రజానీకాన్ని కోరుతున్నది."

ఇండ్ల స్థలాలు

"గ్రామాలలో జనసంఖ్య పెరిగిన కొలది ఇండ్లు కిక్కిరిసిపోతున్నాయి. గ్రామపంచాయితీ లేదా పోరంబోకులు వుండి. జనం ఇండ్లు లేక నానా అవస్థలు పడుతున్నారు. అధికులు పెద్దే ఏండ్లు దాటినా వారికి అతీతులేదు. కొన్ని చోట్ల హరిజనులకు ప్రభుత్వమే కొన్ని ఇండ్లు కట్టించింది. కాని అవి కడిగి పడుకోనుటకే, గోడలు కీటలు వారి పడిపోతున్నవి. వాటి మీద లక్షలకొలది రూపాయలు ప్రభుత్వం ఖర్చుపెట్టి ఈ విధంగా దుర్వినియోగపరచబడ్డాయి. అనంతపురం జిల్లా పరిషత్తు ఆఫీసులో ఇండ్ల స్థలాలకోసం పెద్దిరి అర్జీలు దాదాపు